నవతెలంగాణ
నల్లగొండ
ఆదివారం నవంబర్ 24, 2024 www.navatelangana.com

గ్రూప్ -2 ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

గ్రూప్ -2 సర్వీసెస్ పరీక్ష కోసం నిర్వహించే రెండు ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టుల కోసం మైనారిటీ సంక్షేమ శాఖ, నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో మైనారిటీ యువతీ యువకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి టి. విజయేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఈనెల 29 వరకు దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, కలెక్టరేట్ కాంప్లెక్స్ , మిర్యాలగూడ రోడ్డు, నందు సమర్పించాల్సిందిగా కోరారు. మాక్ టెస్టు డిసెంబర్ 2, 3,9, 10వ తేదిలలో ఉదయం 10:30 నుండి 1.00 , మధ్యాహ్నం 2.00 నుండి 4:30 వరకు నల్గొండ లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరములకు ఫోన్ నెం: 9494345471, 79811 96060 కు సంప్రదించాలని కోరారు.

పీడీఎస్ బియ్యం దందా నిర్వాహకుల అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పీడీఎస్ బియ్యం అక్రమ దందా సాగిస్తున్న ఇద్దరు నిర్వాహకులను శనివారం వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దామరచర్ల మండలం బండవత్ తండా కి చెందిన బండవత్ సర్దార్ ఏపీ కి చెందిన వ్యక్తులతో కలిసి రేషన్ బియ్యం దందా సాగిస్తున్నాడు. ఇటీవల పోలీస్ తనిఖీ లో ఏపీ కి చెందిన నర్సింహా రావు, లింగయ్య లు అరెస్ట్ కాగా సర్దార్ పరారిలో ఉన్నాడని శనివారం చేసిన తనిఖీల్లో సర్దార్ పట్టుబడినట్లు పేర్కొన్నారు. అదేవిదంగా పీడీఎస్ దందా లో పాత నిందితుడైన కామేశ్వరావు అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకుని రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. నర్సింహా రావు లింగయ్య లపై రౌడీ షీట్ ఓపెన్ చేసినట్లు పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ..

ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కున్ రెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కున్ రెడ్డి నాగిరెడ్డి, సిహెచ్.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ(ఎం) తిరుమలగిరి సాగర్ నాలుగో మండల మహాసభ వేములకొండ పుల్లయ్య అధ్యక్షతన మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో 3 వ సారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమిలీ ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ,బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి,గనులు, భూములు,అడవులు సహజ వనరుల మొత్తాన్ని స్వదేశీ విదేశీ పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య యుతంగా పాలన చేయవలసిన ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మి తప్ప ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలనికోరారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏడుగురితో ఎన్నుకున్నారు.మండల కార్యదర్శిగా జటావత్ రవి నాయక్ ,సభ్యులుగా వేములకొండ పుల్లయ్య, బుర్రి సైదయ్య ,నల్లబెల్లి జగదీష్ ,షేక్ చాంద్ భాషా ,రంగాలను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- గురుకుల పాఠశాల తనిఖీ
- ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం కలెక్టర్



కొండమల్లేపల్లి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం, పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని వంటగదిని, కూరగాయలను, బియ్యాన్ని, బియ్యం స్టాక్‌ను పరిశీలించారు. వంట సిబ్బందితో ఎప్పటికప్పుడు కూరగాయలను బియ్యాన్ని శుభ్రంగా కడిగిన తర్వాతనే వంట చేయాలని, కొత్త బియ్యం, పాత బియ్యాన్ని వేర్వేరుగా వండాలని, వంటగదిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలో ప్రిన్సిపాల్ రూమ్ లో ఉన్న ఉపాధ్యాయుల రిజిష్టర్లు, స్టాక్ రిజిస్టర్, ఇండెంట్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడంతో ఆమె ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తూ స్టాక్ ఎంత వస్తుంది ఎంత వండుతున్నారు గుడ్లు, చికెన్ వివరాలు అడగగా 15 రోజుల నుంచి పాఠశాలకు గుడ్లు సరఫరా కాకపోవడంతో ఇండెంట్ వివరాలు ఎందుకు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సదురు కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి పాఠశాలకు గుడ్లు ఎందుకు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ సరిత కేర్ టేకేర్ అంటూ కవితల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు హెల్త్ సూపర్‌వైజర్ వస్తున్నరా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి విద్యార్థులకు ఆర్గానిక్, ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ గురించి బోర్డుపై వివరించారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా నాణ్యమైన భోజనాన్ని వడ్డిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేనియెడల ప్రిన్సిపల్ పై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆమె వెంట తహసీల్దార్ మహ్మద్ అన్వర్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు చదువు పైనే దృష్టి సారించి మంచి లక్ష్యాలను సాధించాలి: కలెక్టర్

దేవరకొండ : విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించి మంచి లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణం లోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోకి ఎలుకలు, బల్లుల వంటివి రాకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎప్పటి స్టాక్ అప్పుడే వినియోగించాలని,నిలువ ఉంచవద్దన్నారు. విద్యార్థులు ఆహారం నాణ్యత లోపం వలన ఇబ్బంది పడకూడదని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతు అశోక్ ను ఆదేశించారు. అనంతరం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. వంటగదిలో పరిశుభ్రతను పరిశీలించి, శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి సాయంకాల అల్పాహారాన్ని తీసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థినులు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు తర్వాత శుభ్రంగా చేతులను కడుక్కోవడం వంటివి పాటించాలన్నారు. పాఠశాలలో భోజనం, ఇతర సౌకర్యాలు బాగా కల్పిస్తుండటం పట్ల ఆమె పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణిని అభినందించారు.విద్యార్థినులు ర్యాంకులపై కాకుండా చదువుపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించారు. ఫిజిక్స్ తదితరులు సబ్జెక్టులపై ఆమె విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు . పక్కనే ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థినులతో అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం ప్రతి రోజు ఇస్తున్న వివరాలు,మధ్యాహ్నం , రాత్రి భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.దేవరకొండ ప్రభుత్వాస్పత్రి



దేవరకొండ

ఆవరణ ,మండలంలోని శేరిపల్లి వద్ద స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తో కలిసి నూతన ఆస్పత్రి భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పరిశీలించారు. ఆమె వెంట దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, తహసిల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు ఉన్నారు.

నిరంతరం ప్రజల పక్షాన నిలిచేది ఎర్రజెండానే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలకు ఏ సమస్య వచ్చినా నిరంతరం వారి పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండా నేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాసభల జిల్లా మహాసభల జయప్రదం కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పాలకుల దృష్టికి తీసుకురావడంలో కమ్యూనిస్టులు నిరంతరం ముందు ఉంటారన్నారు. డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే జిల్లా మహాసభల జయ ప్రధానికి ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వాలని అభ్యర్థించారు. ఓట్ల కోసం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన పాలకులమెడలు వంచాలంటే ప్రజలు కమ్యూనిస్టు పోరాటాలలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు చెన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిర, ఒంటెపాక కృష్ణ, గురుజ స్వరూప, సుంకి మనెమ్మ, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు వెంటనే నిర్మించాలి

నవతెలంగాణ- క్లాక్‌టవర్



నల్లగొండ పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలు జరిగిన చోట ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా పూడ్చివేసి వెంటనే సీసీ రోడ్లు నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీంలి డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) 18,19 వార్డుల శాఖ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ, నందీశ్వర్ కాలనీ, ఎన్జీవో కాలనీలలో నిర్మాణం చేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంలో లోపాలు జరుగుతున్నాయని పర్యవేక్షించాల్సిన పబ్లిక్ హెల్త్ అధికారుల జాడ కనిపించకుండా పోయిందన్నారు. గుంతలు పడి నడవడానికి కూడా వీలుగాని స్థితిలో రోడ్లు ఉన్నాయన్నారు. నిర్మించిన మ్యానువల్స్ రోడ్డుపైకి ఉండి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ,18,19 వార్డుల శాఖ కార్యదర్శి కోట్ల అశోక్ రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు కందుల అశోక్, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, శాఖ సభ్యులు దేవరంపల్లి వెంకట్ రెడ్డి, మందడి రాజశేఖర్ రెడ్డి, జంజీరాల పిచ్చయ్య, ఆవుల గిరి , ఆవుల యోగి, పెండెం సురేష్ , వెంకన్న, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ మైనింగ్ పై సమగ్ర సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ

అక్రమ మైనింగ్ పై రెవిన్యూ ఫారెస్ట్, మైనింగ్ శాఖ ల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక ఉన్నత అధికారులకు సమర్పించనున్నట్లు మైనింగ్ ఆర్ ఐ ఆనంద్ తెలిపారు. శనివారం దామరచర్ల మండలం వాడపల్లి పరిధిలో ని నార్కట్‌పల్లి -అద్దంకి హైవే వెంట ఇండియా సిమెంట్ పరిశ్రమ అక్రమ మైనింగ్‌కి పాల్పడుతున్నారని రైతులు ఆరోపించగా పరిశీలన నిమిత్తం ఇక్కడకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ సిమెంట్ పరిశ్రమ కి ప్రభుత్వం కేటాయించిన భూములు ఎన్ని ఎకరాలు అందులో ఫారెస్ట్, దేవదాయ భూములపై మూడు శాఖల ఆధ్వర్యంలో డిజిటల్ సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సర్వే పూర్తయిన అనంతరం తుది నివేదిక ను ఉన్నత అధికారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ మైనింగ్ సర్వేయర్లు వెంకటేశ్వర్లు, ఇందిర , రైతులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



మత్స్యకారుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని మూసి ప్రాజెక్టులో ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి పరివాహ ప్రాంతంలో చేపలు పట్టే మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రస్తుతం మూడు రకాల చేప పిల్లలను 9 లక్షలకు పైగా విడుదల చేసినట్టు తెలిపారు. మూసి ప్రక్షాళన తర్వాత మత్స్యకారులకు, రైతులకు మేలు జరుగుతుందన్నారు. గతంలో మూసి నీటిని దోసెలతో తాగేవారని, నేడు ఆ నీరు పూర్తిగా కాలుష్యం అయిందన్నారు. ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావాలని మూసి ప్రక్షాళన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, జిల్లా అడ్ హక్ కమిటీ చైర్మన్ కనుకు వెంకటనారాయణ, మూసీ ప్రాజెక్టు మాజీ చైర్మన్లు అలువాల వెంకటస్వామి, సాదుల నరసయ్య, మాజీ డైరెక్టర్లు మాద లక్ష్మీనారాయణ, కొరివి యాదగిరి, ఈదుల యాదగిరి, అల్లి సైదులు, భీమనబోయిన లక్ష్మయ్య, ఎస్కే నయుం, మాద రమేష్, ముర్సు శ్రీను, అంబటి శ్రీను, అంబటి జితేందర్, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన బహిరంగ సభ ఎవరికీ వ్యతిరేకం కాదు

- బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మాలల సింహగర్జన బహిరంగ సభ ఎవరికీ వ్యతిరేకం కాదని బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహ గర్జన సభకు సన్నాహకంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మెన్ లకుమల్ల మధు బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వారీగా మాలలు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్.నాగరాజు, ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చెన్నయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఓపెన్ టాప్ జీపులోలో నల్లగొండలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాలల సింహ గర్జన బహిరంగ సభ ఎవరికీ వ్యతిరేకం కాదని, మాలల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం, మాలలను ఐక్యం చేయడం కోసమే సభ అని తెలిపారు. 30 లక్షల మంది మాలలు ఈ సభకు తరలివచ్చి హైదరాబాద్ నగరాన్ని నీలిమయంగా మార్చాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించి వర్గీకరణ చేస్తే మాలలు అడ్డుకోరుని, మాలలు అడ్డుకుంటే వర్గీకరణ ఆగేది కాదని స్పష్టం చేశారు. ఇది ఉద్దేశపూర్వకంగా ఆర్ఎస్ఎస్ చేసే కుట్రే నని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ పై బీజేపీ కుట్రను తిప్పి కొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కో చైర్మన్ లు మంత్రి నర్సింహయ్య, చెన్నకేశవులు, నాను, గాజుల పున్నమ్మ, నాయకులు జిల్లా కోచైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, రవీందర్, యాదగిరి, నామచక్రవర్తి, అంగారాజు స్వర్ణలత, గీత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు నాయకులు మల్లయ్య సంతాప సభ

నవతెలంగాణ -శాలిగౌరారం

తొలి తరం కమ్యూనిస్టు సీనియర్ నాయకులు బండమీది గూడెం గ్రామానికి చెందిన పర్వతం మల్లయ్య సంతాప సభ శాలిగౌరారం మండలం బండమీది గూడెం లో శనివారం నిర్వహించారు. పలు పార్టీల నాయకులు ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ పర్వతం మల్లయ్య కమ్యూనిస్టు పార్టీ కోసం చేసిన సేవలను కొనియాడారు.జిల్లా లోనే ఊట్కూరు గ్రామానికి ప్రత్యేక చరిత్ర ఉందని,రజాకార్ల కు బూస్వామి వ్యవస్థకు వ్యతిరేకం గా పోరాడిన వీరులు మల్లారెడ్డి లాంటి వారు ఎందరో ఉన్నారని,వారి ని ప్రతి ఒక్కరూ స్మరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతు కూలీ సంఘం నాయకులు కొమరయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు వేముల రామ చంద్రు,షేక్ జహంగీర్,నోముల జనార్ధన్,పల్స గిరి,యానాల లింగారెడ్డి,వేముల సూరయ్య, వేముల లింగయ్య,చింత నరేందర్,వానరాశి నారాయణ,పర్వతం ఆంజనేయులు,శిరిశాల సాయి ప్రతాప్,వివిధ రకాల శాఖల కు చెందిన ఉద్యోగులు,పాల్గొన్నారు.

స్టేట్ మ్యూజియంకు గులాం యాజ్‌దానీ పేరు పెట్టాలి

- ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ డి సూర్య కుమార్



నవతెలంగాణ-నకిరేకల్

హైదరాబాద్ నాంపల్లిలోని వైయస్ఆర్ స్టేట్ మ్యూజియంకు మొట్టమొదటి ఆర్కియాలజీ డైరెక్టర్ గులాం యాజ్ దానీ పేరు పెట్టాలని ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ డి సూర్యకుమార్ సూచించారు. శనివారం రాష్ట్ర మ్యూజియంలో హెరిటేజ్ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ శాసనాలు ఒక పరిశీలన అంశంపై డాక్టర్ సూర్య కుమార్‌చే విద్యార్థులకు వ్యాపనోపన్యాసం ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు శిలా శాసనాలపై ఉన్న అక్షరాలను కాగితం పైకి తీసుకునే ఎస్టాంప్ పేజీ విధానాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. అనంతరం డాక్టర్ సూర్య కుమార్‌ను డిప్యూటీ డైరెక్టర్లు రాములు నాయక్, నారాయణ, డాక్టర్ నాగరాజు ఘనంగా సన్మానించారు.

ఎంజీయూ వివిధ శాఖలకు అధికారుల నియామకం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో పలువురు అధికారులకు స్థానభ్రంశం కల్పిస్తూ మరి కొందరకి నూతన బాధ్యతలను అప్పగిస్తూ ఉప కులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.. మౌలిక వసతుల డైరెక్టర్ గా ఆచార్య ఆకుల రవి, స్టూడెంట్ సఫైర్స్ డైరెక్టర్గా డా శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ గా ఆచార్య అన్నపూర్ణ ఆర్ఎస్ బుట్టి, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా డా తిరుమల, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కోఆర్డినేటర్ గా డా చింత శ్యాంసుందర్ లను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాలా రవి. ఈ సందర్భంగా నూతన నియామక పత్రాలను ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ చేతులమీదుగా తన కార్యాలయంలో అందుకున్నారు. ఈ సందర్భంగా సహ అధ్యాపకులు ,ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ఎస్‌పీఆర్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఎస్‌పీఆర్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈనెల 21న పట్టణంలోని బకల్‌వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో ఎస్‌పీఆర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. కాగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ కొనగంటి శ్రీ నివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, నాదెండ్ల అయ్యన్నలు అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గుడిపల్లి





దేవరకొండ మాజీ శాసనసభ్యులు ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పుట్టినరోజు సందర్భంగా పీఏపల్లి, గుడిపల్లి మండల అధ్యక్షులు ఎలుగూరి వల్లపు రెడ్డి శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్స్ కి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాద సుధాకర్ గౌడ్ ,వంగాల కృష్ణారెడ్డి ,గిరి ,మారుపాక జగన్ ,మహేందర్, భోగాల కృష్ణారెడ, రవి నాయక్ , ఎంపీటీసీ రవి , కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లి : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ జన్మదిన వేడుకలను వనివారం మండలం కేంద్రంలో ప్రముఖ వ్యాపార వేత్త, బీఆర్ఎస్ మండల నాయకులు వెంకట్ రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. కేకు కట్ చేసి బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ఆత్మబంధువు రవీంద్ర కుమార్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులు వితంతువులు వికలాంగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ అంజయ్యకు ఘన నివాళి



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంజయ్య శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ తాడి కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ శనివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చెర్కు లింగం గౌడ్, అయిలి నర్సింహ గౌడ్, జంగయ్యగౌడ సంఘం నాయకులు పందుల రాములు గౌడ్,బీఆర్ఎస్ నాయకులు నీళ్ల లింగ స్వామి, ఎముడాల రాణి తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌లో తహసీల్దార్ తనిఖీ

నవతెలంగాణ-నూతనకల్



మండల కేంద్రంలోని బాలికల హాస్టల్‌ను శనివారం తహసీల్దార్ పి.శ్రీనివాసరావు శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్, బియ్యం స్టాక్ రిజిస్టర్‌లను, భోజన మెనూ నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్ల సౌకర్యం ,నీటి సదుపాయం పరిశుభ్రతను పాటించడం వంటి విషయాలను విద్యార్థులతో చర్చించి వారి అభిప్రాయాలలో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య ఆరోగ్య సిబ్బంది సహకరించే విధానాన్ని కూడా తెలుసుకున్నారు. బాలికల భద్రత కోసం ప్రతిరోజు హాస్టల్లో ఇద్దరు రాత్రి సమయంలో ఉండాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో సునీత ,హాస్టల్ వార్డెన్ పద్మ ,సిబ్బంది ఉన్నారు.

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 24న నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తి చేసుకుని విజయవంతంగా రెండో సంవత్సరంలోకి అడిగిడుగుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు.అందులో భాగంగా నిర్వహిస్తున్న ఈ విజయోత్సవాలకు నియోజకవర్గంలోని ప్రజలంతా పాల్గొనాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలు చేస్తూ ముందుకెళ్తున్నామన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఈ విజయోత్సవాలను విజయవంతం చేసే దిశగా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.

రైతు,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం
26 న మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



రైతు,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 26 న జరిగే మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సీఐటీయూ,తెలంగాణ రైతు సంఘం, వ్యకాస జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలో వచ్చిన నాటి నుండి రైతు. వ్యవసాయ కార్మిక,కార్మిక హక్కులను హరిస్తూ కార్పొరేట్ శక్తుల మతోన్మాద శక్తుల వారి అభివృద్ధికి పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దుచేస్తూ పని గంటలను పెంచుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని పెట్టుబడుదారులకు కారు చౌకగా అమ్మేస్తున్నారని ఆరోపించారు.దాని ఫలితంగా మరింత నిరుద్యోగం పెరుగుతుందన్నారు.ఆర్థిక సంక్షోభం విపరీతంగా పెరుగుతున్నదని దీని మూలంగా అధిక ధరలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర రావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ రంగంలోని మూడు నల్ల చట్టాలను రైతుల పోరాట ఫలితంగా రద్దు చేసినప్పటికీ రైతాంగానికి ఎలాంటి మేలు కలగటం లేదన్నారు.పురుగుల, ఎరువుల మందుల ధరలను విపరీతంగా పెంచుతున్నారని ఆరోపించారు.ఆరుగాలం కష్టపడ్డ రైతులకు ధర లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇవన్నీ కూడా ప్రభుత్వ హత్యలేఅని విమర్శించారు. ఉపాధి హామీ పనిని రద్దు చేయాలని కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్నదన్నారు.,చేసిన పనికి బిల్లులు రాక వ్యవసాయ కూలీలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.డ్రోన్ కెమెరాలతో పని పరిశీలనని, ఆన్లైన్ పేమెంట్ అని రెండు ఫోటోలు అన్ని కూలీలను భయభ్రాంతులను పనికి రాకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు..ఇటీవల కాలంలో ఒక సర్వే ప్రకారం బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధాని అయినా ఈ పది సంవత్సరాల కాలంలో బడా పెట్టుబడిదారులు కట్టవలసిన 20 లక్షల కోట్ల రూపాయలను రద్దు చేయటం దుర్మార్గం అని ఈ తప్పుడు విధానాలు వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని పరిరక్షించాలని పేర్కొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక, రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 26వ తేదీన ఉదయం 10 గంటలకు కొత్త బస్టాండ్ నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు జరిగే మోటార్ సైకిల్ ర్యాలీలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకటరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, నాయకులు బచ్చల కూర స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ట్యాగులతో సంబంధం లేకుండా రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్

నవతెలంగాణ-కోదాడరూరల్



కొనుగోలుకేంద్రాల్లో ట్యాగులతో సంబంధం లేకుండా ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తమ్మర ధాన్యం కొనుగోలుకేంద్రం వద్ద రైతులతో కలిసి మాట్లాడారు. సన్న ధాన్యం విక్రయించిన ప్రతి బస్తాకు ట్యాగులు వేయాలంటూ ప్రభుత్వం నిబంధన పెట్టడంతో రైతులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. సరిపడా ట్యాగులు రాక కేంద్రాల్లో ధాన్యం ఎక్కడి రాశులు అక్కడే ఉన్నాయన్నారు.26 నుంచి భారీ వర్షాలు తుఫాను వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సరిపడా ట్యాగులు సరఫరా చేయాలన్నారు. లేనిపక్షంలో ట్యాగులతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళాలకు బహుమతులు



- డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళాలకు లక్కీ డ్రా ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి బహుమతులు అందజేస్తామని డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక డిపోలో జరిగిన కార్యక్రమంలో నల్లగొండ, హైదరాబాద్, హనుమకొండ రూట్లో నడిచే డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళాలకు బహుమతులను అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు.మహిళా ప్రయాణికులలో లక్కీ డ్రా ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. నల్లగొండ రూట్లో ప్రథమ బహుమతిని మాధవికి, ద్వితీయ బహుమతి నాగలక్ష్మి కి తృతీయ బహుమతి పద్మకు మల్లారెడ్డి గూడెం హైదరాబాద్ రూట్లో ప్రయాణించిన లతకు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి ఉషశ్రీ కి తృతీయ బహుమతి జయలక్ష్మి కి హనుమకొండ రూట్లో ప్రథమ బహుమతి మంజుల, ద్వితీయ బహుమతి సుమలత లకు ఆమె బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు సురేందర్, అసిస్టెంట్ మేనేజరు సైదులు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-చిలుకూరు



నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవనంలో జరిగిన జిల్లా ఎఐవైఎఫ్ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన విధంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3116 రూపాయలు ఇవ్వాలన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగం వారికి కట్టబెడుతున్నాయన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శు చిలక రాజు శ్రీను చేపూరి కొండలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనంతుల రాము కడారు మధు శ్యామ్ సుందర్ వీరయ్య జక్కుల సందీప్ ఫయాజ్ లింగరాజు భరత్ సైదులు మహేష్ పాల్గొన్నారు.

రాజు అకాల మరణం చాలా బాధాకరం

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి
- పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సీనియర్ జర్నలిస్ట్ లోకల్ మీడియా సిటివి రీపోర్టర్ తాళ్లపల్లి నాగరాజు మరణం చాలా బాధాకరమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణా రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక తాళ్లగడ్డలోని నివాసంలో రాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. రాజు తన జీవిత కాలం మొత్తం ప్రజలకి ప్రభుత్వానికి మధ్య సారధిగా ఉంటు అనేక సమస్యల పరిష్కారాం కోసం కృషి చేశాడని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

29న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభలు ఈనెల 29,30 డిసెంబర్ 1వ తేదీలో జరగనున్నాయన్నారు. మహాసభల్లో గడచిన మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలను పునర్ సమీక్షించుకొని, రాబోయే మూడు సంవత్సరాల కాలంలో భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకుంటుందన్నారు . జిల్లాలో నేటికీ అపరిష్కృతంగా ఉన్న విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, చేతివృత్తులు, రైతు, కార్మిక, మహిళా సమస్యలపై భవిష్యత్తులో అనేక పోరాటాలు చేపట్ట నున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, ఎస్కే ఆఫీస్, మొగిలిచర్ల రుద్రమ్మ ,సిహెచ్ కృష్ణవేణి ,పాతూరు శ్రీనివాసరావు, కొండా వెంకటయ్య, గుర్రం యేసు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఈనెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం)జిల్లా మహాసభను జయప్రదంచేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శిబుర్ర శ్రీనివాస్ కోరారు.శనివారంమండలం పరిధిలోని రావులపల్లి గ్రామంలో శాఖ సమావేశంలో మాట్లాడుతూ 29న పెద్ద బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు పార్టీ శ్రేణులు కర్షకులు కార్మికులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)ను ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి జోగునూరి దేవరాజు ,వీరన్న, ఆదిత్య, రామస్వామి, సోమయ్య ,వెంకన్న పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

భువనగిరి పార్లమెంటుసభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెసు అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధిక మొత్తంలోఎంపి నిధులు కేటాయించాలని, అభివృద్ధిలో తుంగతుర్తి నియోజ కవర్గాన్ని ముందు వరుసలో ఉంచాలని కోరారు.కలిసిన వారిలో తిరుమలగిరి మండల కాంగ్రెసు అధ్యక్షులు ఎల్సొజు నరేష్, తుంగతుర్తి మండల కాంగ్రెసు అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, నూతనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డిలు ఉన్నారు.

సిరి డెంటల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఎండి ఆర్ పాఠశాలలో ఉచిత చెకప్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఎండీఆర్ పా ఠశాలలో సిరి డెంటల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ మల్లేశ్వరి పా ఠశాలలోనే విద్యార్థినే విద్యార్థులకు ఉచిత డెంటల్ చెకప్ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఏ విధంగా పండ్లను బ్రష్ చేసుకోవాలో తెలి యజేశారు. తినే ఆహారంలో బ్యాక్టీరియా లేకుండా ఏ విధంగా చూసుకోవాలో పండ్ల పట్ల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బైరెడ్డి దామో దర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నలబోలు భూ పాల్‌రెడ్డి మాట్లాడుతూ సిరి డెంటల్ హాస్పిటల్ వారు పాఠశాల విద్యార్థులకు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉచిత డెంటల్ చెకప్ చేసినందుకు, వారికి సలహాలు, సూచనలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలి యజేశారు. విద్యార్థులు డాక్టర్లు చెప్పిన సూచనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏట నర్సిరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-గరిడేపల్లి



సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని గరిడేపల్లి అప్పన్నపేట గ్రామాలలో మహాసభలకు సంబంధించిన కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.12 ఏండ్ల క్రితం సూర్యాపేట పట్టణం సీపీఐ(ఎం) జిల్లా మహా సభలకు ఆతిథ్యం ఇచ్చిందని పేర్కొన్నారు. ఈనెల 29, 30, డిసెంబర్ 1న జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే నాగుల్ ఎస్.కె బావలి హలీం సురేష్ వెంకటేశ్వర్లు కమలమ్మ రాములమ్మ సైదమ్మ రమణ పాల్గొన్నారు.

పెరిగిన పురుగు మందుల వినియోగం

నవతెలంగాణ-మునగాల



ఈ వానాకాలంలో అన్ని రకాల పంటలపై పురుగు మందులు వినియోగం బాగా పెరిగిపోయింది. దీంతో పురుగు మందుల దుకాణాలు కిటకిటలాడాయి.వరి పంటలపై రెండు సార్లు ఇంకా అవసరమైతే మూడు నాలుగు సార్లు కూడా మందులను పిచికారి చేశారు.సుడి దోమ ఆశిస్తే పంట కోసే సమయంలో కూడా సస్యరక్షణ చర్యలు చేపట్టడం కనిపిస్తుంది. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను తీసుకోకుండానే దుకాణదారులను ఆశ్రయిస్తున్నారు. పంటలకు తెగుళ్ళు సోకితే దుకాణదారులే డాక్టర్లు అవుతున్నారు. తెగుళ్ళ నివారణకు వారి వద్ద వున్న మందులనే రైతులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. వ్యాపారులు ఏ మందు ఇస్తే ఆ మందే తీసుకుపోయి రైతులు పిచికారి చేస్తున్నారు.దుకాణదారులు బ్రాండెడ్ కంపెనీ మందులను విక్రయించకుండా నాసిరకం మందులను అమ్ముతున్నారనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి.పురుగుమందుల విక్రయాలు బాగా పెరిగిపోయాయి.ఈ మందుల బేరాలు లాభసాటిగా వుండడంతో మండలంలో ఒకటి రెండు గ్రామాలు మినహా అన్ని ఊళ్ళలో షాపులు వెలిశాయి. ఈ అమ్మకాల్లో 20నుంచి 30శాతం వరకు బెనిఫిట్ వుంటుందని సమాచారం. ఇది ఇలా వుండగా రైతులకు మందులు అప్పుగా ఇచ్చి నూటికి రెండు రూపాయల చొప్పున వడ్డీలను గుంజుతున్నారు. ఈ వానాకాలంలో మండలంలో 21వేల ఎకరాల్లో వరి పంటలు సాగు చేశారు.ఒక్కొక్క ఎకరానికి రూ.2 వేలు అంత కంటే ఎక్కువ సస్య రక్షణ చర్యల కోసం ఖర్చు చేస్తున్నారు.ఈ లెక్కన మండలంలో 4 కోట్ల20 లక్షల రూపాయలకు పైగా పెస్టిసైడ్ బిజినెస్ నడుస్తుంది.ఈ ఏడు మండలంలో 6906ఎకరాల్లో రైతులు పత్తి పంట వేశారు.ఈ పంటలపై రైతులు సుమారు 2కోట్ల రూపాయలకు మించి క్రిమీసంహారక మందు లను వినియోగిస్తున్నారు.ఇంకా కూరగాయలు పండ్ల తోటలు కలిపితే మొత్తంగా రూ.6 కోట్లకు పైగానే బేరాలు సాగుతున్నాయి.20 శాతం బెనిఫిట్ వేసుకున్నా దుకాణదారులకు సుమారు కోటి రూపాయలకు పైగా లాభాలు గడిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవటంతో పంటలపై తెగుళ్ళు ఆశిస్తున్నాయి. తమ పంటలను కాపాడుకునేం దుకు రైతులు రూ.వేలకు వేలు ఖర్చు చేస్తున్నారు. దీంతో వ్యాపారుల లాభాలు 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా వర్ధిల్లుతుంది.రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టి రైతులు మాత్రం దివాలా తీయక తప్పడం లేదు.

ఆధునిక కాలంలో వైద్య, పరిశోధన రంగంలో ఫార్మసీ విద్య అగ్ర తాంబూలం

- వికాస్ కాలేజీలో జాతీయ వారోత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



ఆధునిక కాలంలో వైద్య పరిశోధన రంగంలో ఫార్మసీ విద్యకు అగ్ర తాంబూలం అని క్లీనో సెల్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సీఎస్ ముజుబుద్దీన్ అన్నారు. శనివారం సూర్యాపేట పరిధిలోని 11వ వార్డు రాయానిగూడెం గ్రామ సమీపంలో గల వికాస్ ఫార్మసి కాలేజ్ ఆఫ్ ఫార్మా సిటికల్ సైన్సుల్లో జాతీయ వారోత్సవాల ముగింపు సదస్సులో ఆయన మాట్లాడారు. తమ క్లీనో సెల్ శిక్షణ సంస్థ నుంచి ప్రతి ఏటా రెండువేల మంది ఫార్మసీ విద్యార్థులను శిక్షణ నైపుణ్యాలలో మెళకువలు నేర్పిస్తున్నామన్నారు. అమెరికాలో ఈ ఏడాది చదువుతున్న మూడున్నర లక్షల మంది భారతీయులలో, ఇంజనీరింగ్ తర్వాత ఫార్మసీ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫార్మసి కళాశాలలో సంఘ గౌరవాధ్యక్షులు డాక్టర్ రామదాసు మాట్లాడుతూ... 20 ఏళ్లుగా వికాస్ ఫార్మసీ విద్యార్థులు, వందల మంది విదేశాలలో విద్య నభ్యసించారని తెలిపారు. వికాస్ ఫార్మసి కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. ఆచార్య ఆడేపు రమేష్ మాట్లాడుతూ.. ఫార్మసి విద్యార్థులలో నైపుణ్య వికాసాన్ని పెంపొందించడమే ఫార్మసీ వారోత్సవాల విశిష్టత అన్నారు. దేశంలో మూడు వేల ఫార్మసీ కళాశాలలో ఈ వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. కళాశాలలో గత ఏడాది నుంచి జరుగుతున్న ఇప్పి ఎస్ఎఫ్ ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యక్రమాలను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కిషోర్ కుమార్ వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి దేవులపల్లి వినయ్ కుమార్, డాక్టర్ నీలమ్మ, డాక్టర్ స్వరూప, డాక్టర్ నరసింహారావు, సతీష్ కుమార్, మహేష్ కుమార్, నవీన్ కుమార్, సుజాత, రాంబాబు, బంటు భవాని, వడ్డే శృతి, శైలజ, తులసి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు వసతిగృహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి




మండల కేంద్రం లో ఇంటర్ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు వసతి గృహం ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ స్టేట్ కోఆర్డినేటర్ నాగులగాని హరీష్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో దినదిన అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మండల కేంద్రం లో ఇంటర్ ఒకేషనల్ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న మహిళా విద్యార్థినులకు వసతి గృహం లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తక్షణమే మహిళా వసతి గృహం మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీజీవిపి తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం విషయంలో తమ్ముడిని చంపిన అన్న

నవతెలంగాణ-గరిడేపల్లి




ఇంటి స్థలం విషయంలో అన్న తమ్ముడిని చంపిన ఘటన శనివారం మండలంలోని రంగాపురం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగాపురం గ్రామంలో ఇంటిస్థలం, వ్యవసాయ భూమి గురించి అన్నదమ్ములు, తండ్రి మాట్లాడుతుండగా మాట మాట పెరిగి, తమ్ముడైన నకిరేకంటి సంజయ్(26)ను అన్న నకిరేకంటి అంజయ్య అలియాస్ అంజి రోకలిబండ కర్రలతో తలపై కొట్టడంతో సంజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంజయ్ గొంతు పైన ఎడమ భుజం పైన తల ఎడమ వైపున గాయాలు ఉన్నాయని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించినట్లు ఆయన తెలిపారు.



సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో శనివారం సీపీఐ(ఎం) జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఇంటింటి ప్రచార ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా మండల కా ర్య దర్శి పోషనబోయి నహుసేన్ మాట్లాడుతూ ఉద్యమాల పురిటిగడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 29న గాంధీపార్కులో జరిగే బహిరంగసభకు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆ పార్టీ 3వ జిల్లా మహాసభల నవంబరు 30 డిసెంబర్ 1వ తేదీలలో ప్రతినిధుల మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలైమందన్నారు. గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో చందాల భిక్షం, సిద్దెల వెంకటయ్య, చిలుకూరి తిరుపయ్య, అన్నపునేని మాధవరావు, చీకూరి నాగేంద్రమ్మ, నర్సయ్య పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో గడ్డి ట్రాక్టర్ దగ్ధం

నవతెలంగాణ-చింతలపాలెం

విద్యుత్ఘాతంతో గడ్డి ట్రాక్టర్ దగ్ధమైన ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చే సుకుంది. స్థానికులు తె లిపిన వివరాల ప్ర కారం మండల కేంద్రం లోని బస్టాండ్ సెంటర్ లోని గల్లీలోకి వెళుతున్న గడ్డి ట్రాక్టర్ విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ టక్కులోని వరి గడ్డి తగల బడుతుండగా డ్రైవర్ గమనించి ఊరు బయటకు కాలే ట్రాక్టర్‌తో వచ్చాడు. ఈ ప్రమాదంలో సింగారం గ్రామానికి చెందిన డ్రైవర్ కాలికి గాయలయ్యాయి. ట్రాక్టర్ టక్కుతో పాటు 100 గడ్డి కట్టలు కాలి పోయాయి. సుమారు రూ. లక్ష 50 వేల నష్టం వాటిల్లిందని, ఇందుకు గల కారణం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఉన్నదని స్థానికులు వాపోతున్నారు. ఎప్పటి నుంచో ట్రాన్స్ ఫార్మర్‌కి ఆన్ ఆఫ్ ఏర్పాటు చేయాలని చెప్పినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

బీజేపీ విజయోత్సవ సంబరాలు

నవతెలంగాణ-నూతనకల్

మహారాష్ట్రలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో అఖండ విజయం సాధించడం పట్ల బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచాలను పేల్చి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధి సంరక్షణ ప్రధాని మోడీ తోనే సాధ్యమని మహారాష్ట్ర ప్రజల నమ్మకమే నేటి విజయానికి నాంది పలికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జక్కుల ఉప్పలయ్య, మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మల్లారెడ్డి వెంకట్రెడ్డి బత్తిని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-మద్దిరాల



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా శనివారం మండల కేంద్రంలో, మండల పరిధిలోని గోరంట్ల రెడ్డిగూడెం గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు కళాబృందం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభయ హస్తం ఆరు గ్యారెంటీ లపై ప్రజలందరూ అవగాహన కల్పించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గడ్డం ఉదయ్, మాగి శంకర్, శ్రీకాంత్, వేణు, ఉపేందర్, మంజుల, శిరీష , రాధ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి కోసం ప్రతిపాదనలు కోరిన కమిషనర్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా పెంచడం కోసం, నూతన భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర వైద్య, విధాన పరిషత్ కమిషనర్ స్థానిక ఆస్పత్రి అధికారులను ఆదేశించడంతో హుటాహుటిన అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినట్లు సమాచారం.ఇటీవల స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సీఎం రేవంత్‌రెడ్డిని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి విన్నవించడంతో ఈ ప్రతిపాదనలు కోరినట్టు విశ్వసనీయ సమాచారం.

ఎంఆర్వో కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగింపు

- నవతెలంగాణ దినపత్రిక కథనానికి స్పందించిన అధికారులు



నవతెలంగాణ-రామన్నపేట

'మురికికూపంగా ఎంఆర్వో కార్యాలయ ప్రాంగణం'అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో ఈనెల 23న పచురితమైన కథనానికి స్పందించిన ఇన్‌చార్జి ఎంఈఓ శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో శనివారం చెత్తను తొలగించే పనిని ప్రారంభించారు. పూర్తిస్థాయిలో చెత్తను తొలగించాలని, షాపింగ్ కాంప్లెక్స్ వారు ప్రాంగణంలోకి మురికినీరు రానివ్వకుండా, చెత్త వేయకుండా గ్రామపంచాయతీ అధికారులు వారికి నోటీసులు ఇచ్చి శాశ్వతమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు కోరుతున్నారు.

ఒకే ఎన్నిక అంటున్న బీజేపీ ఒకే కులానికి ఒప్పుకుంటుందా?

- రాజ్యాంగాన్ని మార్చే మోదీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-భువనగిరి

దేశంలో నేడు బీజేపీ ప్రభుత్వం వనేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు కావలసింది వన్‌క్యాస్ట్ వన్‌నేషన్ అని, భారత రాజ్యాంగానికి మతోన్మాదశక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో ఆ సంఘం జిల్లాస్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి కులం, మతం, భాషా, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైద్ధాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక శక్తులు ఐక్యం కావాలన్నారు.చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు. భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు.కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస, మూఢవిశ్వాసాల మాటున ఉన్నారని చెప్పారు. మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు ఆవేదన వెలిబుచ్చారు. మోడీ బీజేపీ పాలనలో ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులుగా మారాయని ప్రశ్నించిన దబోల్కర్, ఫన్సారే, కల్బుర్గి, గౌరీ లంకేష్ లాంటి మేధావులను హత్య చేశారన్నారు. ఇటీవల ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా మరణానికి బీజేపీ ప్రభుత్వమే కారణమన్నారు. ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందన్నారు. రాజ్యసభ స్థానాలలో రిజర్వేషన్ల తో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను తిప్పి కొట్టాలన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. ఎస్సీ లకు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి చూపాలన్నారు. దళిత అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆరు మండలాల్లో కొనసాగుతున్న భూమి లేని దళితులందరికీ మూడెకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని ఈ ఉద్యమాలలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా కలిసి రావాలన్నారు.ఈ సమావేశంలో కేవీపీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండమడుగు నర్సింహ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వంగి స్వామి పాల్గొని మాట్లాడగా ఇంకా ప్రజాసంఘాల నాయకులు మాటూరి బాలరాజు, లావుడియారాజు, దయ్యాల నర్సింహ, ఈర్లపల్లి ముత్యాలు, పల్లెర్ల అంజయ్య, కొండమడుగు నాగమణి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సందేల రాజేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ దుబ్బ లింగం, గ్యారా అశోక్, పాపగళ్ళ లింగస్వామి, నెలిగొండ కిషోర్ నాయకులు మద్దూరి ఐలయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, వడ్డేపల్లి యాదగిరి, కోట కృష్ణ, కొంపెల్లి గంగయ్య, కంజర్ల అశోక్, జంగంపల్లి ఐలయ్య, మందకిర, ఎటెల్లి నర్సింహ, పోలేపాక గణేష్, వెంకటస్వామి, కిషన్ పాల్గొన్నారు.



విద్యార్థులకు మరిన్ని సేవలు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని గ్రంథాలయ చైర్మెన్ అవేస్ చిస్తీ పేర్కొన్నారు. శనివారం భువనగిరి జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. జిల్లా గ్రంథాలయాల సేవలను, పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందించే భోజనాన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం పరిశీలించారు.హాస్టల్‌లో భోజనం సరిగ్గా పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బోధన, సమస్యలను తెలుసు కున్నారు. క్రమశిక్షణ, అంకితసాధన, లక్ష్యంతో చదువులు పూర్తి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్‌ని పిలిచి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎన్నబోయినఆంజనేయులు, భువనగిరి పట్టణఅధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాసులు పాల్గొన్నారు. పడి పూజలో పాల్గొన్న పైళ్ళ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన పడిపూజలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైలే శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.



జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్ కోరారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు.రజకులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కులవృత్తి అంతరించిపోతుండడంతో బతికే భారంగా మారుతున్న రజకులకు స్వయంఉపాధిపథకాలు ప్రవేశ పెట్టాలన్నారు.ఈనెల 26న భువనగిరి పట్టణకేంద్రంలో పెన్షనర్ల భవనంలో జరిగే ఈ సదస్సుకు తెలంగాణ రజక వృత్తిదారులసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైల్ల ఆశయ్య హాజరవుతారన్నారు.రజకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపై చర్చిస్తారన్నారు.రజకులు సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి ఉపయోగపడే పలు అంశాలను సదస్సులో చర్చిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కడ్తాల భిక్షం, రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

దేశాయ్‌రెడ్డిని పరామర్శించిన డాక్టర్ నగేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, టీజీపీ జిల్లా అధ్యక్షులుగా పని చేసిన, ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన, మొగుళ్ళ దేశా య్‌రెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యంతో అస్వస్థతకు గురైన సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే,డాక్టర్ కుడుదుల నగేష్ శనివారం పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన ఆరోగ్యం కొరకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మలిదశ ఉద్యమకారులు, ఆలేరు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్‌గౌస్,ఎదుల్ల సురేందర్‌రెడ్డి, ముద్దెపాక రత్నాకర్, అధిక మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ పట్టణకేంద్రానికి చెందిన మిట్టకంటిరాణి బుచ్చిరెడ్డి దంపతుల ఏకైక పుత్రిక సుప్రియరెడ్డి వివాహానికి పీఆర్ ఫౌండేషన్ అధినేత పీవీ.శ్యాంసుందర్‌రావు శనివారం బుచ్చిరెడ్డి దంపతులకు రూ.30 వేల ఆర్థికసాయాన్ని ఆ ఫౌండేషన్ సభ్యుల చేత అందజేశారు. సందర్భంగా బుచ్చిరెడ్డి దంపతులు శ్యాంసుందర్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్ట నవీన్‌కుమార్, వెంపటి సుదర్శన్, దేవురుప్పల శ్రీధర్, పొట్ట మహేష్, పొట్ట భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నిరుపేద కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో జిల్లా మండల పరిషత్ పాఠశాలల బాల బాలికలకు డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం హెల్త్ చెకప్ నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం నర్సింహ మాట్లాడుతూ దివిస్ యజమాన్యం అందిస్తున్న సేవలను మండలంలోని ప్రతిఒక్క ప్రభుత్వ పాఠశాల రుణపడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు భాస్కర్, చైల్డ్ లేబర్‌హోం డైరెక్టర్ జ్యోతి కోటేశ్వరరావు, వైద్య సిబ్బంది శ్రీనివాస్, దివిస్ ప్రతినిధులు సాయికృష్ణ,వంశీకృష్ణ పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యలపై ఎస్ఈకి వినతి

నవతెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డిఈ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యుత్ వినయోగ దారుల ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో అడ్డగూడూర్ మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ సుధీర్ కుమార్‌కు పట్టణ విద్యుత్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 1983లో విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు చేశారన్నారు.అప్పటి నుండి పాత కరెంటు స్థంబాలు, పాత వైరు, ఇరిగిన పోళ్ళు, వీధిలో అడ్డంగా ఉన్న పోళ్లను మరిచి నూతనంగా 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు నాలుగు మంజూరు చేసి పట్టణంలో ప్రతి విద్యుత్ పోల్‌కు ఐదు వైర్లను సుమారుగా ఆరు కిలోమీటర్లు లాగినూతన అడ్డగూడూర్ మండల కేంద్రంలో నిత్యం విద్యుత్ అంతరాయం కలగకుండా చేసి అలాగే ఇరిగిన విద్యుత్ స్థంబాల స్థానంలో కొత్తవి నాటాలన్నారు.రహదారి మధ్యలో ఉన్న స్థంబాలను పక్కకు జరపాలని పక్కన ఉన్న ఆవాస గ్రామ మంగమ్మ గూడెంలో రెండు 25 కేవిఏ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. లైన్‌లు ఆన్ ఆఫ్ ఏబి స్విచ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు.వెంటనే అక్కడ ఉన్న మోత్కూర్ ఏడిఈ బాలునాయక్, అడ్డగూడూర్ ఏఈ ఉమాను మీరు మండలకేంద్రానికి వెళ్లి మాజీ సర్పంచ్‌తో కలిసి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. వెంటనే మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ఎస్ఈ సుధీర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

26న దేశవ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే దేశవ్యాపిత నిరసనలు జయప్రదం చేయాలని జాయింట్ ప్లాట్ ఫారమ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ మరియు సంయుక్త కిషన్ మోర్చా జిల్లా నాయకత్వం పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం భువనగిరిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎన్ టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ,రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హాజరై మాట్లాడారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు నష్టం చేసే చట్టాలను తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం విధానాలపై పోరాడి మోడీ మొడలు వంచిన చరిత్ర పోరాటానికి ఉన్నదని తెలిపారు.కార్మిక చట్టాలను రద్దు చేసి నూతన లేబర్ కోడ్ లను తీసుకువచ్చిన మోడీ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని విమర్శించారు.మోడీ విధానాలపై రైతుల చలో ఢిల్లీ పోరాటం నిర్వహించిన రోజు నవంబర్ 26 అని అందుకోసం నవంబర్ 26 న జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు జరిగే ర్యాలీలో, సభలో ప్రజలు , కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు కొల్లూరి రాజయ్య, మాటూరి బాల్‌రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పండు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు సామల శోభన్ బాబు, కోళ్ల కృష్ణ, బోడ భాగ్య పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డిసెంబర్ 15వ తేదీ చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి సీపీఐ(ఎం) మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు.మండలకేంద్రంలో శనివారం కాటమయ్యబస్తీలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు.ప్రజల సమస్యలను అధ్యయనం చేయడంతో పాటు, మహాసభ జయప్రదం కోసం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు పేదలు సిపిఐఎం సానుభూతిపరులు హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ప్రజలు తమ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సీపీఐ(ఎం) బృందం దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా సీసీరోడ్లు, మురుగు కాలువ నిర్మాణం, వీధిలైట్ల సమస్య వల్ల ఇబ్బందులు పడుతున్నామని బృందానికి తెలిపారు.భవిష్యత్‌లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని, ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేష్, మొరిగాడిఅశోక్, ఎండి ఖలీల్ ,మొరిగాడి అంజయ్య, మోరిగాడి రాజు,ఐలి అంజమ్మ, రాజబోయిన భాగ్య, ఘనగాని భాగ్యమ్మ, సీసాకౌసల్య,లక్కాకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు గోడు తీరేదెన్నడో..?

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పట్టించు కోకుండా పాలన కొనసాగు తుందని, రూ. 6300 కోట్లు స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని వాతల్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వనమోదు క్యాంపియన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాశాల నూతన కమిటీ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని తెలిపారు.మూడేండ్లుగా స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి రూ. 6300 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయన్నారు.రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు.విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిఈర్ల రాహుల్,జిల్లా కమిటీ సభ్యులు భవానిశంకర్,నాయకులు మహేష్, అశృత్, శివాజీ,చందు,పూజిత,మేఘన,సంజన,భావుగాలక్ష్మి, శివాని, ఉమ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని పిలాయి పల్లి గ్రామంలో నవంబర్,19,. ఎరుకల కులానికి చెందిన కూతాటి ప్రేమలత యాదగిరి నివాసం ఉండే పూరిగుడిసెను అక్రమంగా కూల్చేసి ఆ కుటుంబంపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు నివాసం ఉండే పూరిగుడిసెను కోల్పోయిన బాధితులకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం పునర్వాసం కల్పించాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, జిల్లా అధ్యక్షులు కూతాడి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం వారు మాట్లాడారు. నవంబర్19,యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో ఆదివాసి ఎరుకల బిడ్డ అయిన కూతాటి ప్రేమలత భర్త యాదగిరి నివాసం ఉండే పూరిగుడిసెను అక్రమంగా జేసీబీతో భూకబ్జాదారులు కూల్చేసే సందర్భంలో అడ్డు పోయిన బాధితులు కూతాటి ప్రేమలతను జేసీబీతో గాయపరిచారన్నారు.దీంతో ఆమెకు నడుము విరగగా భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారని తెలిపారు. వంట సామగ్రి బగోన్లు,మంచాలు, బీరువా ఫ్రిడ్జ్, టీవీ, ఫ్యాన్లు, కరెంటు మీటర్, వాటర్ సంపు మొత్తం ఆస్తి కోల్పోయారన్నారు. దాడి విషయంపై భూదాన్‌పోచంపల్లి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.ఈ విషయంపై చౌటుప్పల్ ఏసీపీ కి ఫిర్యాదు చేశామన్నారు.విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వపరంగా పూరిగుడిసె కోల్పోయిన ఎరుకల కూతాటి ప్రేమలత యాదగిరి కుటుంబనికి నష్టపరిహారం,ఆర్థికసాయంతో పాటు పునర్వాసం కల్పించాలని కోరుతున్నామని తెలిపారు..కుతాటి ప్రేమలత భర్త యాదగిరి పై దాడి చేసి గాయపరిచిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ యాక్టు కింద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,శ్రీరామ్‌సదానందం, కూతాడి రవికుమార్, వనంరమేష్,కోనేటి నర్సింహ, కూతాడియాదగిరి,కూతాడిమహేష్, కూరాకుల శ్రీనివాస్, కూరాకుల బూషన్న, పాతపెల్లి నర్సింహ, నిమ్స్ యాదగిరి, బదనాపురం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నర్సమ్మ కుటుంబాన్ని బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలోని క్రాంతినగర్‌కాలనీకి చెందిన అంబటి నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పద్మశాలి చేయూత సభ్యులు శనివారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి, చిక్కశ్రావణ్‌కుమార్, సిహెచ్. వెంకటయ్య,వంగరిశివకుమార్, చింతకింది వెంకటేష్, గజ్జెలరమేష్, బేతి బాలరాజు, దయాకర్ పాల్గొన్నారు.

డ్రయినేజీ నిర్మాణపనుల్లో నాణ్యత పాటించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జాతీయ రహదారికిరువైపులా నిర్మాణం చేస్తున్న డ్రయినేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాణ్యతగా లేని డ్రయినేజీ నిర్మాణాలను ఆ పార్టీ నాయకులు శనివారం సందర్శించి, పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఫ్లై ఓవర్ బిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అందులో భాగంగా రోడ్డుకిరువైపులా ఉన్న సర్వీసు రోడ్డులో నిర్మిస్తున్న డ్రయినేజీ నిర్మాణాలు నాణ్యతగా లేవని తెలిపారు. చౌటుప్పల్ చెరువు నుండి అలుగు నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. డ్రయినేజీ నిర్మాణ విస్తరణ పెంచాల్సిన అవసరముందన్నారు. భవిష్యత్‌లో చౌటుప్పల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, నాయకులు ఆకుల ధర్మయ్య, భావండ్లపల్లి స్వామి, బత్తుల దాసు, తీగుళ్ల శ్రీనివాస్, బోదాసు నరేశ్ ఉన్నారు.



చంద్రమౌళి వర్ధంతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని చీకటిమామిడి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మచ్చ చంద్రమౌళిగౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు.అనంతరం వారి విగ్రహానికి పార్టీలకతీతంగా పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ మచ్చ చంద్రమౌళిగౌడ్ చేసిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వారి సతీమణి మచ్చ శ్రీదేవి, మాజీ సర్పంచ్ మచ్చ వసంత శ్రీనివాస్‌గౌడ్, బలరాంగౌడ్, బూడిద సాయిగౌడ్, సింగిల్ విండో చైర్మెన్ బాలనర్సింహ, నాయకులు రామగౌడ్, రాగుల బలరాం, ఈశ్వర్‌గౌడ్, రాజన్‌నాయక్,రవీందర్‌రెడ్డి, బాను,సుధాకర్‌రెడ్డి, కుమార్, రాజుయాదవ్, శ్రీనివాస్, జంగయ్య, తదితరు నాయకులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

అర్ధరాత్రి లక్కారం హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డ సంఘటన మండలపరిధిలోని లక్కారంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్ శనివారం తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు దొంతభక్తుని రాజారావు తండ్రి సూర్యనారాయణ (62) కులం విశ్వబ్రాహ్మణ,వృత్తి -గోల్డ్ స్మిత్ ఏపీ నివాసి.శుక్రవారం ఉదయం మృతుడు తన స్వగ్రామం నుంచి హైదరాబాదులో గల తన కూతురు యొక్క ఇంటికి వెళ్లి తిరిగి అదే రోజు రాత్రి 8 గంటలకు భార్యతో కలిసి రాజమండ్రికి ఆర్టీసీ బస్సులో బయలుదేరగా మార్గమధ్యలో చౌటుప్పల్ మండలంలోని లక్కారం గ్రామ శివారులో గల తాజా టిఫిన్ సెంటర్ దగ్గర టిఫిన్స్ కొరకై శుక్రవారం రాత్రి 11:15 గంటలకి బస్సును ఆపారు.ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్ళు రోడ్డుపైన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ పట్టణకేంద్రంలో ఉన్న ఎంఎస్ఎన్ ఆర్గానిక్స్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో పట్టణంలోని సంజీవయ్య కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కాలనీ వాసులతో పాటు గ్రామస్తులు శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించుకున్నారు.డాక్టర్ల సూచన మేరకు వారికి సరిపడా మందులను తీసుకున్నారు.ఈ వైద్య శిబిరంలో కంటి చూపు సమస్య, దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు, గుండె పనితీరు పరీక్ష, నరాలకు సంబంధించిన సమస్యలపై వైద్య బృందం ప్రజలకు సేవలందించినట్లు తెలిపారు. కంటిచూపు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కండ్లద్దాలు అందజేసినట్లు తెలిపారు. అంతకుముందు వైద్య శిబిరాన్ని స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, పరిశ్రమ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లగారి శ్రీనివాస్, గోలినరేందర్‌రెడ్డి, పొట్ట నవీన్‌కుమార్, ఎండిఅక్బర్, కాలనీ సొసైటీ అధ్యక్షులు పొట్ట నర్సింహ, ఉపాధ్యక్షులు పొట్టవెంకటస్వామి, కార్యదర్శి పాషం మహిపాల్, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం భారత రాష్ట్ర సమితి నాయకులు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడు కలను అందోజు శంకరాచారి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీచేశారు. ముఖ్య అతిథిగా కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మహిళా నాయకురాలు నర్ర నిర్మల, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీమాధవరెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి యాదయ్య గౌడ్, తాడూరి పరమేశ్, కొండ శ్రీనివాస్‌గౌడ్, నలపరాజు రమేశ్, శ్రీరాముల నర్సింహ, నీలలింగస్వామి, రఘుగౌడ్,చంద్రశేఖర్, పోకల ఎలిజబెత్, ఎము దాలరాణి, అంజన్‌కుమార్, కృష్ణ, శివ, నాగేంద్రబాబు, సైదులు పాల్గొన్నారు.



పిలాయిపల్లి కాలువలో గుర్రపుడెక్క ఆకు తొలగింపు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పిలాయిపల్లి కాలువలో గుర్రం డెక్కఆకు తొలగింపునకు దివిస్ వారి సహకారం అభినందనీయమని రైతు సంఘం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు.పిల్లాయపల్లి కాల్వ బండి. రావిరాల నుండి చౌటుప్పల్ మండలం పంతంగి సుమారు 45 కిలోమీటర్ల కాల్వ యొక్క గుర్రం డెకకు తొలగించేందుకు రైతు సంఘం కృషితో చౌటుప్పల్ మండల దివిస్ వారి సహకారంతో గుర్రపు డెక్కాకును తొలగించేందుకు శనివారం గుర్రపు డెక్కాకును తొలగించి యంత్రాన్ని ప్రారంభించామన్నారు.కాల్వలో పూర్తిగా గుర్రపుడెక్క ఆకుతో నిండి ఉండడంతో నీళ్ల ముందుకు వెళ్లకపోవడంతో చెరువులు నిండకపోవడంతో సాగు భూములు బీడు భూములుగా మిగిలి పోతున్నాయన్నారు. ఆకును తొలగించడం వల్ల నీరు వేగంగా వెళ్లే చెరువులు కుంటలు నిండి సుమారు 30 వేల ఎకరాలు భూమి సాగు లోకి వచ్చే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్ర మంలో దివిస్ కంపెనీ వారు బొబ్బులబాల కృష్ణారెడ్డి, బోయపల్లి పురుషోత్తంరెడ్డి, కూసుకుంట్ల ఆయిల్‌రెడ్డి,రైతులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | నవంబర్ 24, 2024 | www.navatelangana.com

జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు ప్రాంతా అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతా అభివృద్ధికి కృషి చేయాలని, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి అన్నారు.ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శనివారం జైన్ దేవాలయం ఆవరణలో ఓ న్యూస్ ఛానల్ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జర్నలిస్టులు ప్రభుత్వానికి మూలస్తంభాలాంటివారన్నారు.ప్రజాల పక్షాన నిలిచి



నిజాన్ని నిర్భయంగా ప్రచారం చేయాలన్నారు. న్యూస్ ఛానల్ ప్రతినిధులు బైరి విశ్వనాథం, నర్సింహాచారి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు ఐలయ్య, అంజయ్య, బాలమల్లేష్, రమేష్ గౌడ్, రఘుపతిరెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్‌ను వాడొద్దు

నవతెలంగాణ-భువనగిరి

అర్హత ఉన్న వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలు యాంటీబయాటిక్స్‌ను వాడరాదని జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఎం. మనోహర్ తెలిపారు. శనివారం స్థానిక శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యాంటీ మైక్రోబయల్(ఏఎంఆర్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడారు.ప్రస్తుత జీవనవిధానంలో యాంటీబయోటిక్స్ వాడకం ఎక్కువైందన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలు యాంటి బయోటిక్స్ వాడితే సైడ్‌ఎఫెక్ట్స్ వస్తాయని తెలిపారు.అనంతరం వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యసిబ్బంది డాక్టర్ అర్జున్, హెచ్ఈఓ మల్లికార్జున్, కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం, అధ్యాపకాబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ఇస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, పెన్షన్ల పెంపు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.శనివారం యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామంలో నీటిపారుదల శాఖ కింద 1.65 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన చెక్ డాం నిర్మాణ ఏర్పాటు శంకుస్థాపన చేసి మాట్లాడారు.చిన్న కందుకూరు గ్రామ ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించి అత్యధిక మెజార్టీ ఇచ్చిన గ్రామంగా పేరు ఉందన్నారు.ఇక్కడి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడు వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీరుస్తానని చెబుతూ ఈ గ్రామం పూర్తిగా వ్యవసాయం పైనే ఆధారపడి జీవించే ప్రజలు అధికంగా ఉండడంతో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సహాయంతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహాయంతో నీటిపారుదల శాఖ కింద చెక్ డ్యామ్ మంజూరు చేశారన్నారు.ఈ సందర్భంగా ఐలయ్య మంత్రులు ఇరువురికి కృతజ్ఞతలు తెలియజేశారు.త్వరగా పూర్తిచేసి ఇక్కడి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గ్రామంలో ఉన్న ఎలాంటి సమస్యనైనా తన సొంత సమస్య లాగా భావించి పరిష్కరించేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ కల్లెపెల్లి మహేందర్, తాజా మాజీ ఎంపీటీసీ ఎర్ర పోచయ్య, మాజీ వార్డ్ మెంబర్ కాంగ్రెస్ సేవా జాయింట్ సెక్రెటరీ సుబ్బూరు శ్రీనివాస్, మాజీ వార్డు కోరుటూరు మచ్చంధర్, మాజీ ఎంపిటిసి చందా సాయిబాబా, మాజీ సర్పంచ్ ఎర్ర జాంగిర్, సబ్బూరు నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి స్వామి, బత్తినీ చంద్రశేఖర్, ఎర్ర సంజీవ, దూసరి మల్లేశం, అమీర్ శెట్టి రవి, నమిలే సాగర్, గంధ మల్ల నితిస్, కాటం శ్రీకాంత్, రాకల మహేష్, నమిలే సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

సరిగ్గా నడవని అంగన్వాడీకేంద్రాలు

- మాయమవుతున్న సరుకులు
- అందని పోషకాహారం

నవతెలంగాణ-మోతె



అమ్మఒడి లాంటి అంగన్వాడీ కేంద్రాలు నిరక్షరాస్యులైన ఆయాలకు అప్పజెప్పి టీచర్లు రాకపోవడం వల్ల ఆ కేంద్రాలు అబాసు పాలవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .పూర్తిగా ఆయాలకే అప్పగించి టీచర్లు వెళ్లడం వల్ల ఆశయం నెరవేరటం లేదని ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది ఉపాధ్యాయులు స్థానికంగా ఉండక ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొంటున్నారు. కొంతమంది నాయకులుగా పెత్తనం చేస్తూ కేంద్రాలు నడిపించడం లేదని గ్రామాల ప్రజలు సమాచారం అందిస్తున్నారు .ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మూడు నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలు ఉన్నచోట అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశాయి .వీటి పనితీరును సంబంధిత అధికారులు పర్యవేక్షించడంలేదని పేర్కొంటున్నారు. మండలంలో 54 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి .ఇందులో నాలుగు టీచర్ పోస్టులు ,8 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం మండలాన్ని సిరికొండ, మోతే రెండు సెక్టార్లుగా విభజించారు. సిరికొండ సెక్టర్లు 9 భవనాలు ఉన్నాయి .అద్దె భవనాలు ఐదు , గ్రామ పాఠశాలల్లో నడిచే కేంద్రాలు 12 ఉన్నాయి .మోతేసెక్టర్లో 15 సొంత భవనాలు అద్దె భవనాలు రెండు పాఠశాలల్లో నడిచేవి 11 ఉన్నాయి. ఈ కేంద్రాలు ప్రీస్కూల్ పిల్లలకు గుడ్లు ,బియ్యం ,పాల,బాలామృతం రోజు ఒక గుడ్డు చొప్పున ఇస్తారు .గర్భిణీ బాలింతలకు కేంద్రంలోని గుడ్డుతో పాటు పోషక పదార్థాన్ని ఇస్తారు .ప్రభుత్వం ఇటీవల కొన్ని రోజులు సర్వే నిర్వహించాలని ఆంక్షలు పెట్టింది .ఇప్పుడు సర్వేలో ఉన్నామని చెప్పున్నారు. ఆ సర్వేలో కూడా కొంతమంది టీచర్లు మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పోషిక పదార్థాలైన గుడ్లు నూనె బియ్యము మాయమవుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు చెప్తున్నారు. రావి పహాడ్ నెంబర్ 2 అంగన్వాడి కేంద్రానికి నవ తెలంగాణ వెళ్తే అక్కడ టీచరు సర్వేకి వెళ్లిందని ఆయా కేతమ్మ చెప్పారు. కేంద్రంలో పిల్లలు లేరని అడిగితే 11 గంటలకు వస్తారని చెప్పారు. సంబంధిత సూపర్వైజర్ జ్యోతి టీచర్లు సర్వేలో ఉంటున్నారని చెప్పారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



డిసెంబర్ 15,16,17వ తేదీల్లో చౌటుప్పల్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోవనూరు నర్సిరెడ్డి కోరారు.శనివారం మండలంలోని నాగంవారి గూడెం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాపోరాటాలకు విరాళాలు అందజేసి సహకరించాలని కోరారు.60 ఏండ్లు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్లు రాలేదన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీ ఏర్పడి ఆరు సంవత్సరములు గడుస్తున్నా రేషన్ షాపు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్వేలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. అల్లందేవిచెరువు నూతనంగా రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జనిగలనరసింహ, గ్రామశాఖ కార్యదర్శి గుత్తా రాజేందర్‌రెడ్డి, బి.ఇస్తారి, బద్దం నర్సిరెడ్డి, మేకల రాములు, ఎం.భిక్షపతి, వి.వెంకటయ్య పాల్గొన్నారు.

అక్రమ కేసులను తొలగించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పిలాయిపల్లి రంగనాథ స్వామి దేవాలయం భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించడంతోపాటు అక్రమంగా నివాసం ఉంటున్న తాటి యాదగిరి ఊరిలో ఉన్న సదరు వ్యక్తులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో తీర్మానం చేశారు ఈ సందర్భంగా అఖిల పక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ గత రంగనాథ స్వామి దేవాలయానికి రామచంద్రం భూమిని జాతర కోసం వాడుకోవడానికి స్థానిక యాదగిరి తనకు స్థలం లేక తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకోవడంతో అలయ చుట్టుపహరి నిర్మించడానికి స్థలంలో ఏర్పాటు చేసుకున్న గుడిసెలను తొలగింపు కార్యక్రమంలో గత నెల రోజుల క్రితం యాదగిరికి తెలిపిన గుడి స్థలాన్ని చదును చేయడానికి ప్రయత్నించి స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడానికి గోడ నిర్మాణం చేస్తుండగా గ్రామానికి చెందిన అందరూ అక్కడికి వెళ్లి తనకు చెప్పి గోడను పోలుస్తుండగా కావాలని తన భార్య జేసీపీకి అడ్డొచ్చే క్రమంలో ఎలాంటి దోషించి దూషణలు చేయకుండానే యాదగిరి మాపై అక్రమంగా దూషణ చేశారని కేసులు పెట్టారని గుడి స్థలాన్ని కబ్జా చేయడానికి కాకుండా అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని పోలీసులు గ్రామానికి వచ్చి క్షుణంగా విచారణ జరిపించిన అనంతరం చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సుమలత లక్ష్మణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి, నాయకుడు తోట శ్రీనివాస్‌బాబు, భూషణ్‌గౌడ్,మధు ,సందీప్‌రెడ్డి,కోతం శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయికి టైం స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-హాలియా



జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ లో అనుముల మండల స్థాయిలో టైం స్కూల్ విద్యార్థులు జశ్వంత్, దీక్షిత్ కుమార్, సాయిభవజ్ఞ, విద్యార్థులు మొదటి స్థానం సాధించి జిల్లా సాయికి ఎంపికయ్యారు. విద్యార్థులను టైం పాఠశాల డాక్టర్ మందనరేందర్‌రెడ్డి, పాఠనాల పిన్సిపల్ కత్తి కోటిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవి వి జిల్లా బాధ్యులు లింగాల సైదులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మాడుగులపల్లి



మాడుగులపల్లిలో..

డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడ పట్టణంలో జరిగే 21వ సీపీఐ(ఎం)జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఇందుగుల గ్రామపంచాయతీ పరిధిలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సీనియర్ నగిరే కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామంలో కరపత్రాన్ని విడుదల చేసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాలంలో రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు రైతు సమస్యలు నిరుద్యోగ సమస్య కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ , రైతుల సమస్యలపై సీపీఐ(ఎం) రాజీలేని పోరాటాలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్,వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షులు గడగోడు వెంకటాచారి, రైతు సంఘం నాయకులు కుంచం వెంకన్న,కొడవల లింగయ్య,పద్మ,సైదులు,శ్యామల, చెన్నయ్య,నగిరే సైదులు,సతీష్‌రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : డిసెంబర్ 2,3,4 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం)21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రెమిడాల పరశురాములు, పోలేబోయిన వరలక్ష్మి ,రైతు సంఘం నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శెట్టిపాలెం, అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ప్రచార నిర్వహిస్తూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4వ తేదీలలో నిర్వహించే జిల్లా మహాసభలను కార్యకర్తలు, నాయకులు, హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడి రెక్క వెంకన్న, పెంటమల్ల సుకన్య, కోడి రెక్క మట్టయ్య, నిమ్మల విన్నయ్య ,పొదిళ్ల వెంకన్న, పగిడిపల్లి మట్టయ్య, బత్తుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



గుట్టను అభివృద్ధి చేసింది కేసీఆరే

- మంత్రి కోమటిరెడ్డి నోరు జారకు
- కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరిస్తున్న టెంపుల్ ఈవో
- డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట దేవాలయం గొప్ప పర్యాటక కేంద్రంగా చేసింది కేసీఆర్ అని ఆయన దూర దృష్టి తో ప్రస్తుతం అధికంగా దేవస్థానానికి ఆదాయం సమకూర్తుందని డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణ తోపాటు దేవస్థానంను కూడా అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను కూడా పార్టీ కార్యక్రమంల చేస్తున్న అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. తమ కుటుంబంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తాము 10 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉన్న ఎటువంటి అవినీతికి పాల్పడలేదు అన్నారు.ప్రస్తుతం వాళ్ళ ప్రభుత్వం ఉన్నందున దమ్ముంటే తనపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు .యాదగిరిగుట్ట టెంపుల్ ఈవో కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా భక్తుల సేవలో ఉండాలని ఎమ్మెల్యే సేవలో తరించొద్దని సూచించారు.గుట్టలో మంత్రుల ప్రోగ్రాం అధికారిక కార్యక్రమం కంటే పార్టీ కార్యక్రమంలా జరిగిందని ఫ్లెక్సీలు అడ్డగోలుగా ఏర్పాటుచేసిన ఎందుకు తొలగించలేదని ఈఓను ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ ,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి నాయకులు తోటకూరు బీరయ్య అంకం నర్సింహ, ఆరె శ్రీధర్,పేరబోయిన సత్యనారాయణ కుమార్ బండి వాసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అసత్య ఆరోపణలు తగవు

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం పై, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మాజీ జెడ్పీటీసీ జటావత్ హరినాయక్ అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భాగ్యమ్మ ఫంక్షన్‌హాల్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల పైన, కొంతమంది రాజకీయ నాయకులు రాజకీయంగా ఎదుర్కొనలేక కాంగ్రెస్ ఎమ్మెల్యేల పైన మంత్రుల పైన అసత్య ప్రచారాలు చేస్తూ తమ తప్పులను కప్పించుకుంటున్నారనివారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా కొంతమంది రాజకీయ నాయకులు తాము అధికారంలో ఉన్నామని



భ్రమలో బతుకుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తారన్నారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఉచిత కరెంటు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ ఎంతోమందికి లబ్ధి చేకూరిందని వారన్నారు. ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఆధర్య పడద్దని గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఇబ్బంది పెడితే సైన్ చేయలేదని వారన్నారు. త్వరలో ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు చేకూరుస్తాయని వారన్నారు. అనంతరం గొల్లపల్లి గ్రామానికి చెందిన సమైక్య నగర్ లో కూన వెంకటయ్య కుమారుని చికిత్స నిమిత్తం రూ.48 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు కాంగ్రెస్ మండల నాయకులు అనంతుల పెద్ద జంగయ్య గౌడ్, రూప్ సింగ్, నరసింహ, కేతావత్ శ్రీను,ఇస్లావత్ శ్రీను,కేతావత్ పూర్య కేతావత్ నరసింహ, భాస్కర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు జక్కుల భాస్కర్ ఇస్లావత్ కృష్ణ , పాండు తదితరులు పాల్గొన్నారు.


మార్కుక్ పాండురంగ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ యాదగిరిగుట్ట రూరల్

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం శ్రీ భావనంద పాండురంగ ఆశ్రమం శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాండురంగాశ్రమంలోని రుక్మిణి శ్రీకృష్ణభగవాన్‌ను దర్శించుకొని నిర్వహించిన కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్యాణమూర్తులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత పట్టువస్త్రాలు, బియ్యం సమర్పించారు.అనంతరం ఆశ్రమం మొత్తం కలయ తిరిగి ఆశ్రమ చరిత్ర విశిష్టతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేకమైన భోజనాన్ని ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాండవుల సత్య ప్రకాష్, కోలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంది పంట పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామంలో శనివారం కంది పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ మాలిపురం గ్రామంలో రైతులు 250 ఎకరాల్లో కంది పంటను సాగు చేసినట్లు తెలిపారు. కంది పంటలకు సోకే తెగుళ్లు, నివారణ పై జాగ్రత్తలు వివరించారు. కంది మొగ్గ తొడిగే దశలో ,మొగ్గ తొడిగిన పది రోజులకు మేపిక్ క్వా ట్ క్లోరైడ్ 2000 పిపీఎంను మందును 49 మిల్లీ లీటర్ల మందును 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారి చేసిన పూత రాలటం చాలా వరకు తగ్గుతుందని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ బీసీ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. సాగర్ బీసీ గురుకులంలో ఇంటర్మీడియట్ చదువుతున్న మణికంఠ అండర్-19 విభాగంలో ఈనెల 9వ తేదీన నల్లగొండ డాన్ బోస్కో స్కూల్లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా పోటీలలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 24 ,25 తేదీలలో మహబూబ్నగర్లో నిర్వహించు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి జ్యోతి ,పి ఈ టి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మొద్దు

నవతెలంగాణ-చింతపల్లి



దళారులను నమ్మవద్దని తహసీల్దార్ రమాకాంత్ శర్మ అన్నారు. శనివారం మండలంలోని వెంకటేశ్వర కాటన్ మిల్, శివ సాయి కాటన్ మిల్‌లో తనిఖీ చేసి వారితో మాట్లాడారు. వెంకటేశ్వర కాటన్ మిల్లులో, పత్తి తేమ శాతం తక్కువగా ఉందని పత్తి బాగా లేదని సీసీ అధికారులు కొరివిలు పెడుతున్నారని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి బాగా లేకపోతే క్వింటా నుండి రెండు క్వింటాల పత్తిని కట్ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ అధికారులతో మాట్లాడారు. రైతులకు వద్ద పత్తి కమిషన్ కట్ గా తీస్తే ఉపేక్షించేది లేదని వారు అన్నారు. తాహసీల్దార్ వెంట ఆర్ ఐ సునీత, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

ప్రభాకర్‌రెడ్డి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నెల్లిబండ గ్రామానికి చెందిన యానాల ప్రభాకర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

ప్రముఖ కవి అందెశ్రీ కి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నాగర్జునసాగర్

ప్రముఖ కవి ,గేయ రచయిత అందేశ్రీ విజయ్ విహార్ హెూటల్ మేనేజర్ మిట్టపల్లి శ్రీనివాస్ శనివారం ఘనంగా



సన్మానించారు. శనివారం నాగార్జునసాగర్ నుండి శ్రీశైలానికి వెళ్లే లాంచీలో ప్రయాణం చేయడానికి మరొక కవి వెంకన్నతో కలిసి అందెశ్రీ నాగార్జునసాగర్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు విజయ విహరి అతిథి గృహంలో గడిపారు. ఈ సందర్భంగా విజయ విహార్ రెస్టారెంట్ నిర్వాహకులు మిట్టపల్లి శ్రీనివాస్ జై జై తెలంగాణ గేయం రచయిత అందెశ్రీని, వెంకన్నను మెమెంటో ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవి ,గాయకుడు ,గేయ రచయిత అందెశ్రీ మాట్లాడుతూ పచ్చని అడవుల మధ్యన కృష్ణమ్మ ఒడిలో లాంచి ప్రయాణంలో ఆహ్లాదకరంగా ప్రశాంతంగా గడుపుదామని వచ్చానన్నారు. అనంతరం ఆయన సాగర్ నుండి శ్రీశైలం వెళ్తున్న లాంచీలో ప్రయాణికులతో కలిసి వెళ్లిపోయారు

టై, బెల్టు, ఐడికార్డులు స్పోర్ట్స్ డ్రస్సులు ఉచితంగా పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని తుంగతుర్తి ప్రాథమిక పాఠశాల లో చదివిన పూర్వపు విద్యార్థి జానపాటి సతీష్ కుమార్ ఉపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులకు బెల్ట్, టై,ఐడికార్డ్, స్పోర్ట్స్ డ్రెస్ మరియు షుస్ ఉచితంగా విద్యార్థులకు బహుకరించారు.వాటిని మండల విద్యాధికారి తరి రాము విద్యార్థులకు శనివారం అందజేశారు. తుంగతుర్తి ప్రధానోపాధ్యాయులు సహకారం మండల విద్యాధికారి చెప్పగానే దాతని వెతికి విద్యార్థులకు చక్కటి వసతులు కల్పించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా మండల విద్యాశాఖ నుండి అభినందించడమైనది. ప్రతి ఉపాధ్యాయుడు ఇట్లాంటి అవకాశాలు విద్యార్థులకు కల్పిస్తేపాఠశాలల్లో పూర్వ వైభవం వచ్చే అవకాశం ఉందని ఏంఈఓ తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మాస్టర్ మల్లారెడ్డి,ఉపాధ్యాయులు కృష్ణ, జానపాటి సాంబయ్య,జానపాటి ముత్యాలు, నడ్డి నరేష్, నడ్డి సాంబయ్య,శ్రీకాంత్, కొటేష్, కంసాని వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-మునగాల



మండలపరిధిలోని బరాఖత్‌గూడెంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతుల ను కొనుగోళ్ళు ఏలా జరుగుతున్నాయి ఇబ్బందు లు ఎమైనా వున్నాయని ప్రశ్నించారు.ధాన్యంలో మ్యాచర్ పరిశీ లించారు.కొనుగోలు చేసి బస్తాలు కుట్టే సందర్భంలో ట్యాగ్ కూడా ఉండాలని సూ చించారు.సన్న ధాన్యానికి ఎస్ అనే సింబల్ బస్తా లపై కూడా ఉండాలని గుర్తు చేశా రు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పం పించాలని ఆదేశించారు.రైతుల కు 48 గంటల్లోగా ధాన్యం మద్ద తు ధర వస్తుందని వారి ఖాతాలలో జమవుతున్నాయని తెలిపా రు.మరియు సన్నధాన్యానికి కిం టాకు 500 రూపాయలు బోనస్ కూడా వెంటవెంటనే వేస్తున్నామని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తహసీ ల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఏవో బుంగ రాజు,ఆర్.ఐ. నారప రాజు రామారావు, పిఎసిఎస్ సీఈవో రాజుల బసవయ్య, ఏ ఈ ఓ రేష్మ, పలువురు రైతులు వున్నారు.

ఇంటాక్ హెరిటేజ్ క్విజ్ గెలిచిన తేజ విద్యాలయ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులో ఉన్న తేజ విద్యాలయ విద్యార్థులు ఇంటాక్ హెరిటేజ్ క్విజ్ గెలిచి సత్తా చాటారు అని ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. శనివారం పట్టణం లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఇంటాక్ హెరిటేజ్ క్విజ్ పోటీ జరిగింది. మొత్తం 75 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. తేజ విద్యాలయ విద్యార్థులు సృజన్ గుప్త (9 తరగతి) నితీష్ రాజ్ (8 తరగతి) ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు నవంబర్ 27న హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియంలో జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ద్వితీయ స్థానం షేక్ అఫ్సాన్ (8 తరగతి) ఎల్సా యేలియా ఇజ్రాయేల్ (8 తరగతి) సాధించారు. విజేతలకు తేజ విద్యాలయ డైరెక్టర్ సోమిరెడ్డి , కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ నీలా సత్యనారాయణ బహుమతులు అందించారు.

కార్యకర్తలకు కాంగ్రెస్ అండ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

కార్యకర్తలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని రాజీవ్ స్మారక ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం శుక్రవారం తెలిపారు.శనివారం చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం,రెడ్డిబావి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్కాలలక్ష్మయ్య,నందగిరిబాలరాజు కుటుంబ సభ్యులకు రూ.1వేల చొప్పున రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ మాధవరెడ్డి సహకారంతో ఎంఏ ఖయ్యూం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నల్ల నర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, గంగాపురం వెంకటేశ్,దేవాలయ కమిటీ చైర్మెన్ కుర్నాల వెంకటేష్,మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్‌గౌడ్,నాగరాజురెడ్డి, నర్సింహ, చరణ్, ఎల్లయ్య ,ఇస్తారి, కృష్ణయ్య వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని టేకులసోమారం మానసికవికలాంగుల సంస్థలో భువనగిరి పట్టణానికి చెందిన సంజీవని పెయిన్ రిలీఫ్ సెంటర్ యజమాని మమ్మద్ సమీ అహ్మద్ ఆయన కుమారుడు మహమ్మద్ సదిమ్ అహ్మద్ శనివారం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా నిరాశ్రయులైన వారికి, పేదలకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు తమ చేతనైన సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్ షేక్‌హమీద్‌పాషా, సంస్థ నిర్వాహకులు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఉజలే షా దర్గా గంధం, చిరాగ్ ఊరేగింపు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని స్థానిక చెరువుకట్ట వద్ద గల హజ్రత్ ఉజలే షా గంధం ఊరేగింపు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ గంధం స్థానిక జలీల్‌పుర నుండి హైదరాబాద్ చౌరస్తా నుండి దర్గా వద్ద వరుకు కొనసాగింది. దర్గా వద్ద ప్రార్థనలు చేసి గంధం, పూల చదర్ సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఎండీ షా బొద్దీన్.అలీం ఉద్దీన్. సిరాజ్‌ఉద్దీన్ జియాఉద్దీన్,ఊసముద్దీన్, శామ్సుఉద్దీన్, సుజాద్దీన్, షైక్‌మీరా, ఇర్షాద్ ఇందూరి అసద్, జరీఫ్, ఆరీఫ్, జహీర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం నవంబర్ 24, 2024 www.navatelangana.com

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా శ్రీ రాములు

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా బుర్రి శ్రీ రాములు ఎన్నికయ్యారు.గణపవరంలో నిర్వహించిన పార్టీ మండల మహాసభలో ఆయన్ను మండల కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు శ్రీరాములు చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.మండలంలో పార్టీ పురోభివృద్ధికి పాటు పడతానని చెప్పారు.తన ఎన్నికకు సహకరించిన మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ మహాసభలో కొక్కిరేణి గ్రామానికి చెందిన నందిగామ సైదులు మండల కమిటీ సభ్యులుగా నియమితులైనట్టు తెలిపారు.

పరామర్శ

ఆలేరుటౌన్ : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ,తండ్రి కొండల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ మృతుడి కుటుంబసభ్యులను శనివారం పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలిపారు.చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్‌గౌస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సురేందర్‌రెడ్డి, మహిపాల్, రత్నాకర్,మధు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్‌చైర్మెన్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బంగారిగడ్డలో నూతనంగా నిర్మిస్తున్న స్మశానవాటిక నిర్మాణ పనులను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కన్సల్టెంట్ ఇంజనీర్ రాఘవరెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, షాదీఖానా చైర్మెన్ ఎమ్‌డి.కరీమ్, నాయకులు కానుగుల వెంకటయ్య, ఎమ్‌డి.ఖలీల్, ఎజాస్, సిలివేరు శ్రీశైలం, కానుగు శేఖర్, వీరమల్ల యాదయ్యగౌడ్, రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠీ
- లోగో ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ -నల్గొండ

మీడియా సమాజానికి అద్దం లాంటిదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో జిల్లా ప్రెస్ క్లబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మంచితో పాటు,కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరఫున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీడియా సమాజానికి పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలన్నారు.





మీడియా ప్రతినిధులకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయం తనతో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి దృష్టిలో ఉందని , ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం వస్తుందని అన్నారు. తెలంగాణ సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జర్నలిస్టులు అణచి వేయబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉంటే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయపడ్డారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ లోగోను బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి.. జర్నలిస్టులు వార్తల కవరేజీలో నిక్కచ్చిగా వ్యవహరించాలని, అదే సమయంలో వాస్తవ, అవాస్తవాలు నిర్ధారణ చేసుకొని వార్తలు రాయాలని కోరారు. గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి చొరవతో సీనియార్టీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందజేసేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవనం ఏర్పాటు కు తనవంతుగా సహకారం ఉంటుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఏడీ వెంకటేశ్వర్లు, నల్గొండ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ట్రెజరర్ గుండాల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు గణేష్, మట్టయ్య, మంజుల, అశోక్ రెడ్డి, విజయ భాస్కర్, కిరణ్ రెడ్డి, అష్ఫక్ అహ్మద్, సయ్యద్, యాదగిరి, ఉపేందర్, సురేష్, కనకయ్య, భజరంగ్ ప్రసాద్, సుధాకర్, రామకృష్ణ, భాస్కర్, శ్రీధర్, యాదయ్య, కిరణ్, సాదత్ అలీ, శ్రీనివాస్, ఫణీంద్ర, కృష్ణ, రవీందర్, వెంకటేశ్వర్లు, మదనాచారి, స్రవంతి, ఉయ్యాల లింగయ్య, రామ్ ప్రసాద్, సోమచంద్రశేఖర్, సత్యం, శ్రీనివాస్, దశరథ, పలువురు వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మగవారికి వెసెక్టమి ఆపరేషన్లు

- 28 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు ప్రభుత్వాస్పత్రిలో నిర్వహణ
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-సూర్యాపేట



ఈనెల 28 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు మగవారికి కుట్టుకోతలేనటువంటి వెసెక్టమి ఆపరేషన్ లు ప్రభుత్వాస్పత్రిలో చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు , మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎం) ఆరోగ్య కార్యకర్తలతో కుటుంబ నియంత్రణపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.చాలా కాలం నుండి వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు స్త్రీలకు జరపడం నిలిపివేయడం జరిగిందని తెలిపారు. తద్వారా కుటుంబ నియంత్రణ పాటించాలనుకునేవారు తాత్కాలిక పద్ధతులను అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. అందుకే శాశ్వత పద్ధతి పాటించాలని అనుకునేవారు మగవారికి కుట్టు కోతలు లేని వెసెక్టమీ ఆపరేషన్ లు చేసుకోవాలని కోరారు. ఈనెల 28 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఆపరేషన్లు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి పిహెచ్‌సీ నుండి కనీసం ఐదు కేసులకు తగ్గకుండా తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. చంద్రశేఖర్, డా అనితరాణి, డా. నాజియా, స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరయ్య, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ మత్స్యగిరి, డిపిఓ ఉమా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని డివిజనల్ ఇంజనీర్ ఆఫ్ ఎలక్ట్రికల్ కార్యాలయం లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (ప్రత్యేక కోర్టు)' సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి డీఈ కార్యాలయంలో ఫ్యూజ్ ఆఫ్ కాల్ రిజిష్టర్‌ను విద్యుత్ వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని కోరారు.వినియోగదారుల సేవా కేంద్రం(సీఎస్ సీ)లో సేవల వివరాలను, గృహ అవసరాలకు (డొమెస్టిక్), వ్యాపారం (కమర్షియల్), వ్యవసాయ (అగ్రికల్చర్) అవసరాలకు కావాల్సిన మీటర్లకు డీడీ అమౌంట్, డీడీ ఎవరి పేరుమీద తీయాలనే వివరాలను పొందుపరచాలని కోరారు. రూరల్ ఏఈ, పట్టణ ఏఈ, ఈఆర్‌ఓ కార్యాలయాల పేర్లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కొందరు విద్యుత్ అధికారులు, విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు.సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(ఈ సీ జి ఆర్ ఎఫ్) చైర్మెన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫ్యూజ్ ఆఫ్ కాల్ కొరకు 1912 నెంబర్‌ను ఉపయోగించాలని కోరారు. వేదిక ద్వారా ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తూ, విద్యుత్ సమస్యలైన లోవోల్టేజీ కొత్త కనెక్షన్స్, మీటర్ బిల్లింగ్, పేరు మార్పు మొదలగు సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు.సిటిజన్ చార్టర్‌లో పేర్కొన్న ప్రకారం సకాలంలో సేవలందిస్తామన్నారు. భువనగిరి వినియోగదారుల సేవా కేంద్రంలో వారంలోపు సూచికలు ఏర్పాటు చేయాలని, వివిధ కార్యాలయాల బోర్డులను ఏర్పాటు చేయాలని డీఈని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక మెంబర్ ఫైనాన్స్ ఎస్.రామాంజనేయనాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ సుధీర్‌కుమార్, డీఈఎస్. వెంకటేశ్వర్లు, ఎస్ఏఓలు బాలచంద్రుడు, శ్రీనివాసాచారి, ఏడీలు ఆనంద్‌రెడ్డి (భువనగిరి) మచ్చేందర్ (బీబీనగర్) రాజశేఖర్ (ఆలేరు) బాలు (మోత్కూరు), ఏఈ, సాయికృష్ణ, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు మాటూరిబాలేశ్వర్, పొలిశెట్టి అనిల్‌కుమార్, విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈశా ద్వారా మహిళలు, వాలంటీర్లలో స్ఫూర్తిని పెంపొందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఈశా గ్రామోత్సవం ద్వారా నల్గొండ జిల్లాలోని మహిళలు, వాలంటీర్లలో స్ఫూర్తిని పెంపొందింప చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఈశా గ్రామోత్సవం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నల్గొండ జిల్లాలో ఈశా గ్రామోత్సవం నిర్వహించడం సంతోషమన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈశా గ్రామోత్సవ్ లో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయికి, తదనంతరం జాతీయ స్థాయికి వెళ్తే అక్కడ 5 లక్షల రూపాయల ప్రైజ్ మనీ పొందవచ్చని తెలిపారు. జిల్లా నుంచి పాల్గొంటున్న క్రీడాకారులు నల్గొండ జిల్లాకు బహుమతి తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు. మనస్ఫూర్తితో, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పనిసరిగా ఏదైనా సాధ్యమవుతుందన్నారు. నల్గొండ జిల్లాను దక్షిణ భారతదేశంలో ఒక మంచి గుర్తింపు వచ్చేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్, జడ కోలాటం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని మహిళలకు స్ఫూర్తిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సి.హెచ్. విష్ణుమూర్తి, జిల్లా పౌర సంబంధాల అధికారి యు.వెంకటేశ్వర్లు ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్, ఏచూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

2న సీపీఐ(ఎం) బహిరంగ సభ జయప్రదం చేయండి

నవతెలంగాణ -క్లాక్ టవర్

డిసెంబర్ 2న మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు . శనివారం సుందరయ్య భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2,3,4 తేదీలలో జిల్లా 21వ మహాసభలు మిర్యాలగూడలో జరుగుతున్నాయని 2వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదన్నారు. బహిరంగ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, దండెంపల్లి సరోజ,గాదె నరసింహ, భూతం అరుణ కుమారి , గుండాల నరేష్, మారగోని నగేష్, గంజి నాగరాజు, సలీవోజు సైదాచారి, తదితరులు పాల్గొన్నారు.

25 తులాల బంగారం చోరీ

నవతెలంగాణ- చండూరు

25 తులాల బంగారం చోరీ జరిగిన సంఘటన శనివారం మున్సిపల్ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ కేంద్రానికి చెందిన మొగుదాల కవిత ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బీరువాలో దాచిన లాంగ్ చైన్, చంద్రహారం, నక్లెస్, చైన్, రింగ్ లు, చెవి కమ్మలు, బిస్కెట్ బంగారం మొత్తం కలిపి సుమారు (25 తులాలా బంగారం), 50 తులాల వెండి, 70 వేల నగదు ను దొంగిలించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దయతో చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను



అసెంబ్లీ సమావేశాలలో ఆలేరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు శాసనసభ్యులు బీర్లఐలయ్యను యాదగిరిగుట్ట నివాసం వద్ద శనివారం కలిసి ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ, అసెంబ్లీలో అధికార ప్రకటన చేయించాలని వినతిపత్రం అందజేశారు. ఏటూరు నాగారంను విన్యా డివిజన్ కొరకు గత ఐదు సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నామని,ప్రజలనుండి డిమాండ్ ఉందని, ఆలేరు అభివృద్ధి జరగాలంటే ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశం లేదని ఎమ్మెల్యే ఐలయ్యకు వివరించారు. గత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై అధికార ప్రకటన చేసి ,ఆలేరు ప్రజలను మోసం చేసిన తీరును ఎండగెట్టారు . రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయిస్తానని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని, ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు సంవత్సరం కావస్తున్న, ఇంతవరకు అమలు కాలేదని, డిసెంబర్లో జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తూ అధికార ప్రకటన చేయించాలని ఎమ్మెల్యేకు గట్టిగా సూచించారు. డిసెంబర్లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ సంబంధించిన అధికార ప్రకటన కోసం నా శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్ ,ఎండి సలీం,పద్మ సుదర్శన్ ,కామెడీ ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్యనంద గంగేష్, బాంబేరవి ,కామిటికార్ అశోక్, బేతి కృష్ణహరి,కట్ట సమరసింహారెడ్డి, చౌడబోయినకనకయ్య, యేలుగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు అరగంటకో బస్సు నడపాలని వినతి

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ నుండి హైదరాబాదుకు ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసులు ప్రయాణికుల రద్దీకి సరిపడా లేనీ కారణంగా మహిళా ప్రయాణికులు, మిర్యాలగూడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మిర్యాలగూడ నుండి హైదరాబాదుకు ప్రతి అరగంటకు ఒక బస్సు నడిపించాలని కోరుతూ తెలంగాణ కుల సంఘాల జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ గుండెబోయిననాగేశ్వర్‌రావు యాదవ్ శనివారం డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నుండి హైదరాబాదుకు ఎక్స్ప్రెస్ బస్ సర్వీసులు లేని కారణంగా ప్రభుత్వ వారు ప్రవేశపెట్టినటువంటి మహిళా ఉచిత బస్సు సౌకర్యం నీరుగారుతుందని, ఆ పథకం ద్వారా మహిళలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందని, తక్షణమే మిర్యాలగూడ నుండి హైదరాబాదుకు ప్రతి అరగంటకు ఒక బస్సు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, పోనేటి శేఖర్ పాల్గొన్నారు.

బీసీల సమరభేరిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరగబోయే బీసీల సమరభేరి విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో సమరభేరి కర పత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 75 కోట్ల బీసీలకు బీసీ ప్రజానీకానికి బడ్జెట్ కేంద్రం 2000 కోట్లు మాత్రమే కేటాయించడం బీసీలను అవమానపరిచిందని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడం దారుణమన్నారు. బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ చట్టబద్ధత కల్పించి బీసీలకు ఉద్యోగ రిజర్వేషన్లను జనాభా లెక్కల ప్రకారం 56శానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, క్రాంతి కళాశాల ప్రిన్సిపల్ దుండిగల్ల అశోక్, మాజీ సర్పంచులు అబ్బన బోయిన శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన లింగం యాదవ్, బొడ్డుపల్లి శంకర్, జెట్టమొని యాదయ్య, మేడిపల్లి జంగయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీచట్టంలో అక్రమాలకు తావుల్లేకుండా చూడాలి

నవతెలంగాణ-చిలుకూరు



ఉపాధి హామీ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినందున ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా ఉండాలని సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మట్ట రాగమాయ అన్నారు.శనివారం ఆలోచన ఫౌండేషన్ చైర్మెన్ ఎం.నాగరాజు ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ చట్టాన్ని ఎక్కడా లేని విధంగా అవినీతి అక్రమాలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ప్రస్తుతం సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైనందుకు తనకు సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు అనంతరం ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో రైతులకు పక్షపాతిగా నిలబడి న్యాయం చేయాలని భవిష్యత్‌లో ఇంకా ఎన్నో పదవులు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏడుకొండలు,శ్యాంబాబు, వెంకన్నదయానంద్,పురుషోత్తం, గణేష్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండలపరిధిలోని చిర్రగూడూరు గ్రామ నివాసి ఖమ్మంపాటి అంజయ్యగౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందులసామేలు మృతుని నివాసానికి వెళ్లారు.మృతుని చిత్రపటంపై పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్యయాదవ్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు, కోటమర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరు సోమన్న, కాంగ్రెస్ నాయకులు కూటికంటి రమేష్, చిత్తలూరు అశోక్, మందుల సోమన్న పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన మున్సిపల్ మాజీ చైర్మెన్


నవతెలంగాణ-భువనగిరి




నల్గొండ జిల్లాకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శనివారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రాష్ట్రంలోనే రిజర్వేషన్లను వెంటనే అమలు అయ్యేటట్టుగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపే బాబు, రాజు, ప్రభాకర్, నరేష్, ఉపేందర్, సిద్దు, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-అర్వపల్లి



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని విద్యార్థుల వివరాలను రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారాన్ని అందించాలన్నారు. భోజన సామగ్రిని సరుకులను పరిశీలించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆహార విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్ ఉన్నారు.



సర్వే దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మునిసిపాలిటీలో చేపట్టిన సమగ్ర సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుల సర్వేలో సేకరించిన సమాచారాన్ని పట్టణంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాల్లో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజేత డిగ్రీ కళాశాల, మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని సిస్టంలలో నమోదు కార్యక్రమం చేపట్టారు. మిర్యాలగూడ పట్టణంలోని 33,603 కుటుంబాలను సర్వే నిర్వహించారు. సర్వే పత్రాలను పెద్ద పెట్టెల్లో భద్రపరచి డేటా ఎంట్రీ కేంద్రాలకు తరలించారు. కేంద్రాలలో సుమారు 90 కంప్యూటర్లను ఏర్పాటు చేసి సుమారు 140 కంప్యూటర్ ఆపరేటర్లతో నమోదు కార్యక్రమం ప్రారంభిం చారు. డేటా ఎంట్రీ పనులను మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ పర్యవేక్షిస్తున్నారు. శనివారం ఆయా కేంద్రాల్లో తిరిగి జరుగుతున్న ఎంట్రీ పనులను పరిశీలించారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

జిల్లా కేంద్రమైన సూర్యాపేట పట్టణంలో ఈనెల 29న జరిగే సీపీఐ(ఎం) జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను కోరారు.శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద జరిగిన రైస్‌మిల్ దినకూలీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కుల పరిరక్షణకై పోరాటాలలో నిలిచే పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ,వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు హామీలు అమలు చేయకుండా మాటలకే పరిమితమయ్యే పరిస్థితి నెలకొన్నదన్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ల వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంటి తిరపయ్య, చింతల వెంకటమ్మ ,మోదాల గోపమ్మ, నాగవెల్లి మంగ, చంద్రకళ, సైదమ్మ వేముల మహాలక్ష్మి, పద్మ, రమణ, పిచ్చమ్మ సీతమ్మ ,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



తుక్కాపూర్ బృహత్ పల్లెప్రకృతివనం సందర్శన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామానికి శనివారం వచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలో మృగత్ పల్లె ప్రకృతి వనాన్ని, పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీల పెంపకం, రెవెన్యూ ప్లాంటేషన్ విధివిధానాలను పరిశీలించారు. వాటి నిర్వహణ, వనరుల లభ్యత, గ్రామపంచాయతీ సిబ్బంది పనుల నిర్వహణ విషయాలను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక బృందాల ఆవశ్యకత నిర్వాహనను అడిగి తెలుసుకున్నారు. టీఎస్ఐఆర్డి జేడి అనిల్‌కుమార్, జెడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి, డీఆర్డిఓ నాగిరెడ్డి, అడిషనల్ డీఆర్డిఓ సురేష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ దినాకర్, సెర్పు సంస్థ ప్రతినిధులు, ఉపాధి హామీ చట్టం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ద్వితీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ప్రజాఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలో నిర్వహిస్తున్నట్లు ఆ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ కాశపాక మహేందర్ కోరారు.శనివారం జిల్లాకేంద్రంలోని అమరవీరులస్థూపం వద్ద సంబంధిత కరపత్రాలను జిల్లా సలహాదారు బట్టు రామచంద్రయ్యతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ కో కన్వీనర్ కావాలియాదయ్య, రాసాలబాలస్వామి, గుండెబోయినబాలకృష్ణ,సెక్యులర్ రైటర్ ఫోరం బాధ్యులు షేక్ అమీద్‌పాషా, డీటీఎఫ్ బాధ్యులు జి. శ్రీనివాసాచారి, చిక్కుల కరుణాకర్, రాసాల నర్సింహ పాల్గొన్నారు.

ఎంపీ అనిల్‌ను సన్మానించిన సాయిబాబా

నవతెలంగాణ-ఆలేరుటౌన్



హైదరాబాద్ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌ను, హైదరాబాదులో శనివారం మినిస్టర్ క్వార్టర్స్ వద్ద, పట్టణానికి చెందిన దినచర్య సంస్థ అధ్యక్షులు సిహెచ్ సాయిబాబా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు ఎన్.శ్రీనివాస్, బి.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-భువనగిరి

ప్రియాంకగాంధీ విజయం పట్ల స్థానిక ప్రిన్స్‌కార్నర్ వద్ద కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు శనివారం సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మజాహర్, బర్రె నరేష్, పిట్టల బాలరాజ్, బెండ శ్రీకాంత్, మంగ ప్రవీణ్, సలావుద్దీన్, లయక్ అహ్మద్,పోకల యాదగిరి. అభిద్ అలీ పాల్గొన్నారు.

పేదలకు టీడీపీ అండ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

తెలుగుదేశం పార్టీ జెండా పేదోడి అండ అని ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు రేగు బాల నరసయ్య తెలియజేశారు. శనివారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపర్తి మల్లేష్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్తులకు సభ్యత్వాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాసాయిపేట గ్రామ సీనియర్ నాయకులు ఎండి బాబు, మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, గ్రామ నాయకులు బండకింది కృష్ణ, సుంచు యాదగిరి, కృష్ణ, స్వామీ, యాదగిరిగుట్ట పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, ఎడపెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఇచ్చిన పెన్షన్ హామీలను అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్



ఎన్నికలకు ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ.మోత్కూర్ మున్సిపల్ కమిషనర్ కు శనివారం వికలాంగులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగావికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులకు, వితంతువులకు రూ.4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిందని, దాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. వికలాంగులకు రూ.6000 పెన్షన్ పెంచి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని పెరిగిన పెన్షన్ ఇస్తామని చెప్పి సంవత్సరం గడుస్తుందని పెన్షన్ పెంపు కోసం44,49.767 మంది లబ్దిదారులు ఎదురుచూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాజు, గుండు శ్రీను, మోత్కూర్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి నాగేశ్వర్, పురుగుల లింగయ్య పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో విద్యార్థులకు బంగారు భవిష్యత్

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఎన్సిసితో విద్యార్థులకు బంగారు భవిష్యత్ నిర్మించబడుతుందని జిల్లా ప్రభుజపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు డి మంజుల అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం ఎన్సిసి దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ఆలేరు పాఠశాలలో ఉన్న ఎన్సిసి యూనిట్, ప్రతి విషయంలో ముందంజలో ఉంటూ విద్యార్థులకు క్యాడేట్లకు ఎన్నో అవ కాశాలు కల్పిస్తుందన్నరు. ఎన్‌సీసీ బాధ్యులు వెం కటేష్ మాట్లాడుతూ ఎన్‌సీసీతో భవిష్యత్ కాలంలో ఉన్నత చదువుల కొరకు, ఉద్యోగాల కొరకు, సర్టిఫికెట్ ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు ఆర్ సైదులు, పి నరేంద్రస్వామి, పి.మెగారాజు, స్వర్ణలత, హేమలత, జ్ఞాన ప్రసూన, రాధిక, రోహిణి, సత్యనారాయణ, జె, సైదులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్

జిల్లాలోని భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో నవంబర్ 19వ తేదీన ఎస్టి ఆదివాసి ఎరుకల తెగకు చెందిన కూతాటి ప్రేమలత, ఆమె భర్త యాదగిరి నివాసం ఉండే పూరి గుడిసెను అక్రమంగా కూల్చేసి, ఆ కుటుంబం పై దాడి చేసి గాయపరిచిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం నాయకులు మాట్లాడుతూ బాధితుల కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం తోపాటు పునర్వాసం కల్పించాలని కోరారు.ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయంతో పాటు ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేసి నిరుపేద ఆదివాసి ఎరుకల కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. వ్యవసాయ భూమి మూడు ఎకరాలు ఇచ్చి ,ఉపాధి అవకాశం కూడా కల్పించాలని కోరారు.కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు,శ్రీరామ్ సదానందం, కూతాడి రవికుమార్, వనం రమేష్, కోనేటి నరసింహ, కూతాడి సురేష్, కూతాడి యాదగిరి, కూతాడి మహేష్ ,కూరాకుల శ్రీనివాస్, కూరాకుల బూషన్న , పాత పెల్లి నరసింహ ,నిమ్స్ యాదగిరి, బదనపురం శ్రీరాములు, కుతాటి మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కిసాన్ సీడ్స్ దుకాణాన్నిపరిశీలిస్తున్న ఏఓ

నవతెలంగాణంమిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ మిర్యాలగూడ పట్టణంలోని కిసాన్ సీడ్స్ దుకాణాన్ని శనివారం సందర్శించి సాధారణ తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా షాపులో కొన్ని కంపెనీల విత్తనాల నమూనాలను తీసి పరీక్ష నిమిత్తం ల్యాబ్ పంపడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలోని సీడ్స్ డీలర్లు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, లూజు సంచులలో కానీ, బిల్లులు లేకుండా కానీ విక్రయించరాదని రైతులకు పక్కా బిల్లులను ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత సీజన్లో చలి తీవ్రంగా ఉండటం వలన విత్తనాలు మొలకెత్తకుండా ఉంటాయని రైతులు 10 కిలోల విత్తనాలకు 80 గ్రాముల నైట్రిక్ ఆసిడ్ని పోసి మొలక కట్టుకోవాలని సూచించారు.

కృషి పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రాజేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కరోనా సమయంలో తండ్రిని కోల్పోయిన బాధ, ఇంటికి పెద్దదిక్కుగా మారి మరోవైపు ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎలాగైనా సం పాదించాలనే పట్టుదల, ఆలేరు పట్టణానికి చెందిన రచ్చ రాజేష్ ఇటీవల ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికై కరీంనగర్ జిల్లాలోని సిటిసి శిక్షణా కేంద్రంలో 9 నెలలుగా కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తిచేసుకుని ఐజి కమలహాసన్‌రెడ్డి చేతుల మీదుగా అంబర్పేట్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా బాధ్యతలు చేపట్టారు. కరోనా కష్టకాలంలో తన తండ్రి డీలర్‌గా కొనసాగుతున్న క్రమంలో కరోనా సోకి పదిరోజులు హైదరాబాదులోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించగా, ముగ్గురు ఆడపిల్లలు, రాజేష్ చిన్నవాడైనా కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన ఆత్మస్థైర్యంతో డిగ్రీ చదువుకొని ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందడంతో ఆలేరు పట్టణ ప్రజలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమారుడి ని పోలీస్ యూనిఫాంలో చూడడం తనకు సంతోషంగా ఉందని తల్లి భాగ్యలక్ష్మి తెలిపారు.

మాదిగ ఆత్మీయుల సమ్మేళన సభకు తరలిని నాయకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నల్గొండలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్‌లో జరుగుతున్న మాదిగ ఆత్మీయుల సమ్మేళన సభకు భువనగిరి నుంచి తరలివెళ్ళినట్లు నాయకులు ఇటుకల దేవేందర్ మాదిగ తెలిపారు.తరలిన వారిలో బర్రె జహంగీర్,బట్టు రామచంద్రయ్య,దుబ్బ రామకృష్ణమాదిగ, దర్గాయి హరిప్రసాద్ ,పడిగల ప్రదీప్, గ్యాస్ చిన్న, సిర్పంగ సుభాష్,కోళ్ల జహంగీర్,జాలిగంశివ, బొడ్డుకృష్ణ, అందే సాయి,నరికడప నర్సింగ్‌రావు,పల్లెర్ల బలస్వామి , నాగరం శంకర్,గోపి బాబు పాల్గొన్నారు.



సదరు సమ్మేళనంకు రావాలని ఆహ్వానం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రామన్నపేట మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న సదరు సమ్మేళనానికి రావాలని కోరుతూ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఆయన తోపాటుగా యాదవ విద్యావంతుల వేదిక గౌరవ అధ్యక్షులు సింగన బోయిన మల్లేష్ యాదవ్, గౌరవ సలహాదారు తోటకూర యాదవ్‌కు సదర్ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేటలో జరిగే సదర్ కార్యక్రమానికి జిల్లా అన్ని మండలాల నుంచి యాదవులు, మేధావులు, యువకులు, మహిళలు, పెద్దలు, రామన్నపేట మండలంలోని ప్రతి గ్రామం నుంచి యాదవులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ సభ జిల్లా గౌరవ అధ్యక్షులు ముఖాముల దుర్గ యాదవ్, లింగస్వామి యాదవ్, బాత్క నరేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాజాపేట మండల ప్రత్యేక అధికారి జింకల శ్యాంసుందర్, ఎంపీవో ఆవుల కిషన్ బృందం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అన్నం బాగానే ఉందని, కానీ కూరలు మాత్రం కొంచెం పలచగా ఉన్నవని తెలిపారు.. అనంతరం స్కూల్ పరిసరాలు, సానిటేశన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.